విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
ద్విభాషా దినపత్రిక
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 259 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 24 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 259 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 24 THURSDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# శారదాపీఠం భూ కేటాయింపులు రద్దు..

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు



అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది.ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు, సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**విశాఖ శారదాపీఠానికి భూ కేటాయింపు రద్దు..**

విశాఖకు చెందిన వివాదాస్పద పీఠాధిపతి స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి జగన్ ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిన 15 ఎకరాల అత్యంత విలువైన భూమిని వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ తన గురువు, అత్యంత సన్నిహితుడైన స్వరూపానందేంద్ర కోరిందే తడవుగా.. భీమిలి పట్టణాన్ని ఆనుకుని కొత్తవలస గ్రామ పరిధిలో, సముద్ర తీరానికి దగ్గర్లో రూ.కోట్ల విలువ చేసే భూమిని ఎకరం రూ.లక్ష చొప్పున అడ్డగోలుగా ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ భూ కేటాయింపులపై సమీక్షలో భాగంగా ఎన్డీయే ప్రభుత్వం దీన్ని గుర్తించింది. శారదాపీఠానికి భూముల కేటాయింపును రద్దు చేయాలని నిర్ణయించింది.

# మా మద్దతు ఎప్పుడూ దౌత్యానికే: బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ పునరుద్ఘాటన




న్యూఢిల్లీ: రష్యా వేదికగా జరుగుతోన్న బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్రమోదీ కీలకవ్యాఖ్యలు చేశారు. భారతదేశం దౌత్యం, చర్చలకు మద్దతు ఇస్తుందని, యుద్ధానికి కాదని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా కల్లోల పరిస్థితులు, ఆర్థిక అస్థిరతలు, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి పలు సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచాన్ని సరైనమార్గంలో తీసుకువెళ్లడంలో బ్రిక్స్ సానుకూలపాత్ర పోషిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు."కొవిడ్ వంటి సవాళ్లను ఎదుర్కొన్నట్టుగానే.. మనం భవిష్యత్తు తరాలకు కొత్త అవకాశాలను సృష్టించగలం. అలాగే ఉగ్రవాదం, ఉగ్ర సంస్థలకు వనరులను సమకూర్చడాన్ని కట్టడి చేసే విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించొద్దు. ఉగ్రవాదాన్ని ఉగ్రవాదంగానే చూడాలి. మన దేశాల్లో యువతను అతివాదభావజాలం వైపు మరల్చే చర్యలను అడ్డుకునే విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. సైబర్ సెక్యూరిటీ, సురక్షిత కృత్రిమ మేధకోసం అంతర్జాతీయ నియంత్రణలను తీసుకువచ్చేందుకు మనమంతా కృషి చేయాలి" అని సూచించారు.అలాగే బ్రిక్స్ భాగస్వాములుగా ఇతర దేశాలను ఆహ్వానించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో వ్యవస్థాపక సభ్య దేశాల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలన్నారు. ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు రావాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తుచేశారు. గ్లోబల్ సౌత్(వర్ధమాన దేశాలు) దేశాల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భిన్నమైన ఆలోచనాధోరణులు, భావజాల సమ్మేళనంగా ఏర్పడిన బ్రిక్స్.. ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఇది 'బ్రిక్స్' కూటమి 16వ శిఖరాగ్ర సదస్సు . ఈ సందర్భంగా సభ్య దేశాల నాయకులు దిగిన గ్రూప్ ఫొటోను భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో బ్రిక్స్ కూటమి ఏర్పాటైంది. ఇప్పుడు దాన్ని విస్తరించి ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలకూ సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరణ తర్వాత ఇదే తొలి శిఖరాగ్ర సదస్సు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం మార్గదర్శకాలు – దరఖాస్తులు, అర్హులు..!



అమరావతి: ఏపీ ప్రభుత్వం మరో హామీ అమలు దిశగా నిర్ణయం తీసుకుంది. సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపావళి నాడు ప్రారంభం కానుంది. ఈ పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నారు.ఇందు కోసం ప్రభుత్వం పైన ఏటా రూ 2,684 కోట్ల భారం పడనుంది. ఈ పథకం అమలులో భాగంగా అర్హత..దరఖాస్తు..మార్గదర్శకాలను ఏపీ ప్రభుత్వం ఖరారు చేసింది.రాష్ట్రంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హతలను ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ ఉండటంతో పాటుగా అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నారు. ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం రేపటి నుంచి ( ఈ నెల 24) బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆయిల్ కంపెనీలతో చర్చలు పూర్తయ్యాయి.ఈ నెల 24 నుంచి బుక్ చేసుకున్న వినియోగదారులకు ఆన్ లైన్ విధానంలో ఉచిత గ్యాస్ పథకం అమలుకు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీని జమచేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 లుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్? కు రూ.25 సబ్సిడీ ఇస్తోంది. ప్రస్తుతం ప్రతి సిలిండర్ ధర రూ.851లుగా ఉండగా.. ఈ పథకం అమలు ద్వారా ప్రభుత్వంపై రూ.2 వేల 684 కోట్ల అదనపు భారం పడనుంది. ఐదేళ్లకు రూ.13 వేల 423 కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు లెక్కలు తేల్చారు.బీపీఎల్ కుటుంబాలకు.. తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా ఈ పథకం అమలు చేయనున్నారు. ప్రతీ నెలా రేషన్ కార్డు ద్వారా నిత్యావసరాలు పొందుతున్న వారు .. స్థిర నివాసం ఉన్న వారిని అర్హులు గా నిర్ణయించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతా లబ్దిదారుల ఆదాయ ఎంత వరకు ఉంటే అర్హులో ప్రభుత్వం స్పష్టం చేసింది. అదే విధంగా గ్యాస్ సిలిండర్ ను గృహ వినియోగం కోసమే వినియోగించాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి నాడు పండుగ వాతావరణంలో ఈ పథకం ప్రారంభం కానుంది. అయితే, తెల్ల రేషన్ కార్డు లేక పోయినా..దరఖాస్తు చేసుకున్న వారి విషయం లో వెసులుబాటు కలిగించాలనే డిమాండ్ పైన ప్రభుత్వం నిర్ణయం ఏంటనేది తేలాల్సి ఉంది.

# మిస్టరీగా మారిన.. షేక్ హసీనా 'రాజీనామా లేఖ'!



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆగ్రహానికి గురైన షేక్ హసీనా.. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి దేశం వీడాల్సి వచ్చింది.అక్కడ తాజాగా మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే, ఈసారి మాత్రం దేశాధ్యక్ష పదవి నుంచి మొహమ్మద్ షహాబుద్దీన్ (మిగతా 5వ పేజీలో)

# సవరణలు చేసి చట్టాన్ని బలహీనం చేశారు: కేంద్రంపై సుప్రీం అసహనం



దిల్లీ: శీతాకాలం సమీపిస్తుంటే చాలు.. ఉత్తర భారతం మరీ ముఖ్యం గా దేశ రాజధాని దిల్లీలో గాలి నాణ్యత దిగజారుతుంది. ఎప్పటిలాగే దీనిపై చర్చలు, విమర్శలు జరుగుతు ంటాయి.తర్వాత దీని గురించి అంతా మర్చిపోతుంటారు. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి నెలకొంది. ఈనేపథ్య ంలో కేంద్రాన్ని ఉద్దేశించి సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. 'పంట వ్యర్థాలు తగలబెట్టడం' సమస్యపై కఠిన చట్టాలు రూపొంది ంచకపోవడంపై అసహనం వ్యక్తంచేసి ంది. సవరణలతో పర్యావరణ చట్టాలను ఎలాంటి ప్రభావం చూపని వాటిగా మార్చారంటూ వ్యాఖ్యానిం చింది. అలాగే వ్యర్థాలను తగలబెట్టేవా రిపై కఠిన చర్యలకు సంబంధించి కొత్త నిబంధనలను 10 రోజుల్లో తెలియ జేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇటీవల గాలి కాలుష్యాన్ని అరికట్టడంలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ విఫలం కావడంపై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. "పంట వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కనీసం ఒక్క కమిటీ కూడా వేయలేదు. ఏటా ఈ సమస్యను చూస్తుంటే సీఏక్యూ ఎం చట్టం అమలుకావడం లేదని తెలు స్తోంది. కమిటీలు ఏర్పాటుచేశారా? చట్ట ప్రకారం ఏం చర్యలు తీసుకున్నారో కనీసం ఒక్కటైనా చూపించండి. దిల్లీ ఎన్‌సీఆర్ రాష్ట్రాలకు గతంలో చెప్పి నవన్నీ గాల్లో మాటలుగానే మిగిలినట్లు కనిపిస్తోంది" అని సీఏక్యూఎంను సుప్రీం ధర్మాసనం నిలదీసింది.

# సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష వాయిదా




అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడింది. తుఫాన్‌గా ఆవిర్భవించింది. దీని ప్రభావం ఏపీతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై తీవ్రంగా ఉండబోతోంది.ఉత్తరాంధ్ర సహా ఈ మూడు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.తూర్పు- మధ్య బంగాళాఖాతంలో ఈ తుఫాన్ కేంద్రీకృతమైంది. ఈ తెల్లవారు జామున 5:30 గంటల సమయానికి ఒడిశాలోని పారాదీప్‌కు ఆగ్నేయ దిశగా 520, పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపానికి దక్షిణ ఆగ్నేయ దిశగా 610, బంగ్లాదేశ్‌లోని ఖేపుపారాకు ఆగ్నేయ దిశగా 610 కిలో మీటర్ల దూరంలో ఉంది.ఈ తుఫాన్ గురువారం అర్ధరాత్రి లేదా శుక్రవారం తెల్లవారు జామున ఒడిశాలోని పూరీ- పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ఐలండ్ మధ్య తీరం దాటనుంది. బాలాసోర్ సమీపంలో గల ధర్మా పోర్ట్ వద్ద తీరాన్ని తాకుతుందనే అంచనాలు ఉన్నాయి. ఆ సమయంలో 140 నుంచి 160 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.దీని ప్రభావం వల్ల బుధవారం నుంచి 25వ తేదీ వరకు ఉత్తరాంధ్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయి. బలమైన ఈదురుగాలులు వీస్తాయి. ప్రత్యేకించి ఒడిశాలో అతి భారీ వర్షాలు పడనున్నాయి. ఇప్పటికే అక్కడ సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఎగిసిపడుతున్నాయి. గంజాం, పూరీ, జగత్‌సింగ్ పూర్, కేంద్రాపారా, భద్రక్, బాలాసోర్, మయూర్‌భంజ్, కియోంఝర్, ఢెంకనాల్, జైపూర్, అంగుల్, ఖుర్దా, నయాగఢ్, కటక్ జిల్లాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవును ప్రకటించింది ప్రభుత్వం. నేటి నుంచి మూడు రోజుల పాటు అంటే 25వ తేదీ వరకు సెలవు ఉంటుంది. తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మరో ఒడిశా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సివిల్ సర్వీసుల పరీక్షలను వాయిదా వేసింది. ఈ మేరకు ఒడిశా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. మళ్లీ ఎప్పుడు ఈ పరీక్షలను నిర్వహిస్తామనేది ఇంకా వెల్లడించలేదు. వారం రోజుల్లో కొత్త తేదీని ఖరారు చేస్తామని పేర్కొంది.సివిల్ సర్వీస్ పరీక్షలను నిర్వహిం చడానికి 2023లో నోటిఫికేషన్ జారీ అయింది. అప్పట్లో ఖరారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27వ తేదీన ఈ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. తుఫాన్ సంభవించనున్నందున దీన్ని వాయిదా వేసినట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెల్లడించింది.

# వయనాడ్‌లో నామినేషన్ వేసిన ప్రియాంకాగాంధీ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీవయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.దానిలో భాగంగా బుధవారం ఆమె నామినేషన్ వేశారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు వెంట రాగా ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు."నేను 17 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తొలిసారి నా తండ్రి కోసం ప్రచారంలో పాల్గొన్నాను. 35 ఏళ్ల నా రాజకీయ జీవితంలో నా తల్లి, సోదరుడు, నా తోటి నేతల కోసం ప్రచారంలో పాల్గొన్నాను. కానీ నాకోసం ప్రచారంలో పాల్గొనడం ఇదే తొలిసారి. వయనాడ్‌లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, నా కుటుంబానికి కృతజ్ఞతలు. మీరు అవకాశం ఇస్తే.. మీకు ప్రాతినిధ్యం వహించడాన్ని నేను గౌరవంగా భావిస్తాను" అని ఆమె వెల్లడించారు.కొద్దినెలల క్రితం వయనాడ్‌లో కొండచరియలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ ప్రకృతి విపత్తులో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు ఇళ్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చింది. "నా కళ్లతో ఆ వినాశనాన్ని చూశాను. కుటుంబాలను కోల్పోయిన పిల్లల్ని చూశాను. పిల్లల్ని కోల్పోయిన తల్లుల్ని కలిశాను. సర్వస్వం కోల్పోయిన కుటుంబాలతో మాట్లాడాను. ఇంత కష్టంలోనూ ఒకరికొకరు సహకరించుకోవడం నన్ను ఆశ్చర్యపర్చింది. ఇలాంటి వ్యక్తుల మధ్య నేను భాగం కావడం గొప్ప గౌరవం" అని అన్నారు.ఈ సందర్భంగా తన సోదరిని ఉద్దేశించి ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడారు. "వయనాడ్‌కు ఇద్దరు ఎంపీలు ఉంటారు. ఒకరు అఫీషియల్, మరొకరు అనఫీషియల్. ఈ ఇద్దరు లోక్‌సభలో మీ సమస్యలను లేవనెత్తుతారు" అంటూ ప్రియాంక విజయంపై ధీమా వ్యక్తం చేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేసింది. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇక సుదీర్ఘ కాలం తర్వాత కుమార్తె నామినేషన్ వేళ.. సోనియా కేరళలో పర్యటించారు.

# ఏపీపీఎస్సీ చైర్మన్‌గా అనురాధ - చంద్రబాబు ఎంపిక వెనుక..!



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ ను ఖరారు చేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు సమయం నుంచి పలువురి పేర్లు రేసులో ఉన్నాయి.రిటైర్డ్ డీజీపీల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల సమయంలో పరీక్షల నిర్వహణ .. ఉద్యోగాల భర్తీ పైన ఇచ్చిన హామీలిచ్చారు. దీంతో. ఏపీపీఎస్సీ కీలకంగా మారుతోంది. ఈ సమయంలో అనేక చర్చల తరువాత ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారిణి అనురాధ ను చంద్రబాబు ఎంపిక చేసారు.

**అనురాధ ఎంపిక :** ఏపీ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ మహిళా ఐపీఎస్ అనురాధను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన తరువాత 2014లో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం లో అనురాధ ఇంటలిజెన్స్ చీఫ్ గా నియమితులైన తొలి మహిళా అధికారిగా నిలిచారు. అయితే, ఆ తరువాత అనురాధ స్థానంలో ఏబీ వేంకటేశ్వర రావును చంద్రబాబు నిఘా చీఫ్ గా నియమించారు. అనురాధ ఏపీలో హోం శాఖ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో శాంతి భద్రతల అదపు డీజీగా వ్యవహరించారు.

**ఏపీపీఎస్సీ ప్రక్షాళన :** ఐపీఎస్ అధికారిగా సమర్ధవంతంగా పని చేసిన అనురాధను ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం చేసిన సిఫార్సుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం తెలిపారు. 1987 బ్యాచ్‌కు చెందిన ఏఆర్ అనురాధ భర్త నిమ్మగడ్డ సురేంద్రబాబు కూడా ఐపీఎస్ అధికారి. ఏపీపీఎస్సీ ఛైర్మన్ నియామకం సమయంలో ప్రభుత్వం పలువురి పేర్లను పరిశీలించింది. వైసీపీ హయాంలో మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా పని చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన తన పదవికి రాజీనామా చేసారు. ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణ.. ఉద్యోగాల కల్పన పైన ఎన్నికల సమయంలో కూటమి నేతలు కీలక హామీలు ఇచ్చారు.

**ప్రభుత్వం కసరత్తు :** ఇక, వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ పరీక్షలతో పాటుగా మూల్యాంకణం పైన ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు ఏపీపీఎస్సీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ప్రకటించిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పేర్లు పరిశీలించారు. పూనం మాలకొండయ్య, కేరళలో పనిచేస్తున్న కె.శ్రీనివాస్, గతంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో వైస్ చాన్సలర్ పనిచేసిన అప్పారావు, యలమంచిలి రామకృష్ణ పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. చివరగా అనురాధను ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా ఎంపిక చేసారు.

# ఎడిటోరియల్

## అధిక జనాభా వరమా!

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఇష్టమున్నా లేకున్నా జనాభా అంశంపై చర్చ ఊపందుకుంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మరో ఏణ్ణర్థంలో ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో ఈ చర్చ ఎంతో అవసరమైనదీ, తప్పనిసరైనదీ.అయితే ఇందులో ఇమిడివున్న, దీనితో ముడిపడివున్న అనేకానేక ఇతర విషయాలను కూడా స్పృశిస్తే ఈ చర్చ అర్థవంతంగా ఉంటుంది.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామూహిక వివాహాల సందర్భంగా సోమవారం కొత్త దంపతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, '2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన పుణ్యమా అని చిన్న కుటుంబానికి బదులు ఎక్కువమంది సంతానాన్ని కనాలని ఆశీర్వదించే రోజులొచ్చేశాయి' అని వ్యాఖ్యానించటం గమనించదగ్గది. తెలుగునాట అష్టయిశ్వర్యాలు లభించాలని దంపతులను ఆశీర్వదించినట్టే తమిళగడ్డపై కొత్త దంపతులకు 16 రకాల సంపదలు చేకూరాలని ఆకాంక్షించటం సంప్రదాయం.ఆ ఆకాంక్షను పొడిగించి ఎక్కువమంది పిల్లల్ని కనాలని ఆశీర్వదించాల్సి వస్తుందన్నది ఆయన చమత్కారం. ఆ మాటల వెనక ఆంతర్యం చిన్నదేమీ కాదు. పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యాక లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలూ అమాంతం 753కు చేరుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. అంటే ఒక్కసారిగా 210 స్థానాలు పెరుగుతాయన్న మాట! ఆ నిష్పత్తిలో శాసన సభల్లో సైతం సీట్ల పెరుగుదల ఉంటుంది.జనాభా పెరుగుదల రేటులో తీవ్ర వ్యత్యాసాలు కనబడుతున్న నేపథ్యంలో అధిక జనాభాగల ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలూ... ఆ పెరుగుదల అంతగా లేని దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సంఖ్యలో స్థానాలూ వస్తాయన్నది ఒక అంచనా. మరో మాటలో చెప్పాలంటే జనాభా నియంత్రణపైనా, విద్యపైనా, ఆర్థికాభివృద్ధిపైనా పెద్దగా దృష్టి పెట్టని రాష్ట్రాలు లాభపడబోతున్నాయన్నమాట!దేశంలో చివరిసారిగా 1976లో పునర్విభజన జరిగింది. ఈ ప్రక్రియ క్రమం తప్పకుండా చేస్తే సమస్యలకు దారి తీయొచ్చన్న కారణంతో 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి పునర్విభజన ప్రక్రియను 2000 వరకూ స్తంభింపజేశారు. అయితే 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.దాని ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య, వాటి పరిధి 2026 తర్వాత జరిగే జనగణన వరకూ మారదు. అయితే ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలను హేతుబద్ధీకరించవచ్చు. దాని పర్యవసానంగా ఉమ్మడి ఏపీ అసెంబ్లీలోని 294 స్థానాల సంఖ్య మారకపోయినా ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో జిల్లాలవారీగా సీట్ల సంఖ్య మారింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాగే జరిగింది.ప్రతి రాష్ట్రానికీ దాని జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్‌సభలో ప్రాతినిధ్యం కల్పించాలని మన రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దేశంలో ప్రతి ఒక్కరి ఓటు విలువా ఒకేవిధంగా ఉండాలన్నది దీని ఆంతర్యం. 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా వేయక తప్పలేదని కేంద్రం ప్రకటించింది. కనుక వాస్తవ జనాభా ఎంతన్నది తెలియకపోయినా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని సాంకేతిక బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ సంఖ్యను 142 కోట్లుగా లెక్కేస్తున్నారు.రాష్ట్రాలవారీగా జనాభా ఎంతన్న అంచనాలు కూడా వచ్చాయి. దాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఉత్తరప్రదేశ్ నుంచి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 80 కాస్తా 128కి చేరుతాయి. బిహార్‌కు ఇప్పుడు 40 స్థానాలున్నాయి. అవి 70కి ఎగబాకుతాయి. అలాగే మధ్యప్రదేశ్‌కు ఇప్పుడున్న 29 నుంచి 47కూ, రాజస్థాన్‌కు ప్రస్తుతం ఉన్న 25 కాస్తా 44కు పెరుగుతాయని అంచనా. మహారాష్ట్రకు ప్రస్తుతం 48 ఉండగా అవి 68కి వెళ్లే అవకాశం ఉందంటున్నారు. కానీ అదే సమయంలో జనాభా నియంత్రణలో విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య స్వల్పంగా ఉంటుంది.దేశ జనాభా వేగంగా పెరుగుతున్నదనీ, ఇదే కొనసాగితే భవిష్యత్తులో అందరికీ చాలినంత ఆహారం లభ్యం కావటం అసాధ్యమన్న అభిప్రాయం ఒకప్పుడుండేది. ఎమర్జెన్సీ రోజుల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన ఉదంతాలకు లెక్కేలేదు. మొత్తంగా జనాభా పెరుగుతూనే ఉన్నా, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశం మనదే అయినా గడిచిన దశాబ్దాల్లో పెరుగుదల రేటు తగ్గింది. ఈ తగ్గుదల సమంగా లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా, ఉత్తరాది రాష్ట్రాల్లో స్వల్పంగా నమోదవుతోంది. ఉదాహరణకు 1951లో తమిళనాడు జనాభా బిహార్ కంటే స్వల్పంగా అధికం. 6 దశాబ్దాల తర్వాత బిహార్ జనాభా తమిళనాడుకన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ!దక్షిణాదిన జనాభా పెరుగుదల పెద్దగా లేకపోవటానికి ఆర్థికాభివృద్ధి, స్త్రీలు బాగా చదువు కోవటం, దారిద్ర్యం తగ్గటం ప్రధాన కార ణాలు. దేశ జనాభాలో 18 శాతంగల దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీకి 35 శాతం వాటా అందిస్తున్నాయి. కుటుంబాల్లో స్త్రీల నిర్ణయాత్మక పాత్ర ఉత్తరాదితో పోలిస్తే పెరిగింది. కీలకాంశాల్లో ఉత్తరాది రాష్ట్రాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఈ వైఫల్యం వరం కావటం న్యాయమేనా? స్టాలిన్ మాటల ఆంతర్యం అదే.మరికొందరు నేతలు జనాభా పెంచమంటూ ముసిముసి నవ్వులతో సభల్లో చెబుతున్నారు. ఇది నవ్వులాట వ్యవహారం కాదు. పునరుత్పాదక హక్కు పూర్తిగా మహిళలకే ఉండటం, అంతిమ నిర్ణయం వారిదే కావటం కీలకం. అసలు పునర్విభజనకు జనాభా మాత్రమే కాక, ఇతరేతర అభివృద్ధి సూచీలనూ, దేశ ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రాల పాత్రనూ పరిగణనలోకి తీసుకోవటం అవసరం. ఈ విషయంలో విఫలమైతే దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి పెరగటం ఖాయమని కేంద్రం గుర్తించాలి.

### కల్పన ప్రగతి మహిళా సంఘం ఆధ్వర్యంలో ..

## ఘనంగా కామ్రేడ్ బెజ్జం శ్రీనివాస రావు 6వ వర్ధంతి సభ



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 23 : అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ బెజ్జం శ్రీనివాస రావు 6వ వర్ధంతి సభను కల్పన ప్రగతి మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన బుధవారం మండలం లోని వెదుళ్ళపల్లి పంచాయతీ ఎక్స్ ఎంపీ కొల్లా వెంకయ్య కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్. విష్ణు హాజరయ్యారు. ముందుగా కామ్రేడ్ బెజ్జం శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు, ఆయన జీవిత సహచరి బెజ్జం రూతమ్మ కుమారుడు కమలాకర్ మరియు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పూలమాలలతో నివాళులర్పించి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ భజన్ శ్రీనివాసరావు మార్క్సిస్టు, లెనినిస్ట్ ఆలోచన విధానం నాయకుడని, 2018 అక్టోబర్ 26న గుండె నొప్పితో బెజ్జం శ్రీనివాసరావు మరణించారని అన్నారు, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తక్షణమే భూమిలేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. మండలం వెదుళ్ళ వల్లి పంచాయతీలోమాజీఎంపీ కొల్లా వెంకయ్య కాలనీలో నివాసముండే నిరుపేదలకు నివేశన పట్టాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బాపట్ల కర్లపాలెం ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీలో నివాసం ఉండే నిరుపేదల ఇండ్లకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు బాపట్ల మండలం కొండబట్లవారిపాలెం పంచాయతీ పరిధిలో నల్లమడ డ్రైన్ పై నివాసం ఉండే నిరుపేదలైన యానాదులు 50 కుటుంబాల వారికి నివేశనస్థలాలు మరియు జీవన భృతికి 90% సబ్సిడీతో గోకుల పథకం కింద గొర్రెలు మేకలు పాడి గేదలు నిరుపేదయానాధులకు ఇతర పేదలకు ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న రతు కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని, ఇలా ఆత్మ హత్యలకు పాల్పడుతున్న రైతులలో ఆ ఆలోచనలు ఆపే చర్యలు ప్రభుత్వాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతంలోనూ రాష్ట్రంలోనూ అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను గుర్తించి వాటిలో పరిశ్రమల నిర్మాణం చేయాలని నిరుపేదలకు, పేదలకు, సాపేక్ష పేదలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు మినీ కిరణా వ్యాపారులు, వీధి వ్యాపారులు, ఇతర వ్యాపారులకు ప్రభుత్వం ,ఫైనాన్స్, ప్రైవేట్ ఫైనాన్స్ లు బ్యాంకులు ఇచ్చిన అన్ని రకాల అప్పులను రద్దు చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు ప్రభుత్వ బ్యాంకులు రుణాలు ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పాచి పని చేసే (ఇంటి పని) వంట పని కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ సంస్కరణల చట్టాలను చిత్తశుద్ధిగా అమలు చేసి భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలనే లక్ష్యంతో చిత్తశుద్ధిగా పనిచేసిన కా.."బెజ్జం శ్రీనివాసరావు ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరు ఎర్రజెండా పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు ముప్వల రాఘవులు, ప్రగతిశీల మహిళా సంఘం బాపట్ల డివిజన్ అధ్యక్షులు ఎస్కే అజిత, కార్యదర్శి ముప్వల పల్లవి, ఏఐ కేఎంఎస్ నాయకులు ఎంపీ రంజాన్, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు ఎస్డి నాగూర్ బి అరుణోదయ కళాకారులు మిక్కిలి చిన్న ,బాజీ ,గౌడ పేరు మరియమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి బోరు, మోటర్ ను ప్రారంభించిన తెదేపా నాయకులు



రాయల్ జర్నలిజం, రాయచోటి, అక్టోబర్ 23: రాయచోటి మండలం, డి. అబ్బవరం గ్రామం,కమ్మ పల్లి, నక్కలవాండ్లపల్లిలో బుధవా రం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు నూతన బోరు మోటార్లను బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అధికంగా నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామంలో బోరు వేసి మోటారు బిగించి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో అవసరమైన గ్రామాలలో బోర్లు వేయించడం జరుగుతుందన్నారు. డి అబ్బవరం, కమ్మపల్లి గ్రామాలలో బోరు వేసి గ్రామానికి నీటి సరఫరా చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అబ్బవరం గ్రామానికి చేరుకున్న డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలిక ఆచూకీ లభ్యం




రాయల్ జర్నలిజం,రాయచోటి, అక్టోబర్23:తప్పిపోయిన షేక్.రోషిని బాలిక ఆచూకీని రాయచోటి పట్టణ పోలీసులు సీఐ చంద్ర శేఖర్ సిబ్బంది ఎట్టకేలకే కనుగొన్నరు..ఈ సందర్భంగా తల్లి దండ్రులు మాట్లాడుతూ బాలిక కనపడలేదు అని పిర్యాదు ఇచ్చిన గంటల వ్యవధిలోనే తన పాపను తమకు అప్పగించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జగన్ పాల్గొన్నారు.

## అండర్ 14 టెన్నిస్ టోర్నీకి బాలబాలికలు ఎంపిక




రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 23:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు), మహల్ నందు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాల్ బ్యాడ్మింటన్ అండర్ -14 విభాగంలో బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు), మహల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ చెంగల్రాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీ షేక్.నిజాముద్దీన్, మాజీ సర్పంచ్ మొహ్మద్ అలీ, అన్నమయ్య జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీమతి వసంతమ్మ, ఫిజికల్ డైరెక్టర్లు నాగరాజ, రియాజ్ అహ్మద్, వెంకటేష్ , నరేంద్ర, గోపి, జయచంద్ర, రెడ్డి ప్రసాద్,ఇంద్రాణి, ఆనంద మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గోన్నారు. జిల్లా జట్టు కు ఎంపికైన వారు నవంబర్ 6,7 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.జిల్లా జట్టు కు ఎంపికైన బాలుర జట్టు. లక్ష్మి నరసింహ రెడ్డి, హేమంత, భరత్, దిలీప్, చరణ్ రాజ్, పవన్, వెంకట్, అఖిల్, దర్షన్, నాగమల్లేష్, పార్థివ్ రతన్, బాలాజీ, రంజిత్, ఉమర్, సతీష్ , హర్షవర్ధన్.బాలికల జట్టు:- లక్ష్మి , పూజిత, శ్రీలక్ష్మి , లక్ష్మి ప్రియ, జూలీ, నయశ్రీ, ధనుశ్రీ, నిహారిక, రేఖశ్రీ,కల్పన, యామిని, దేవి ప్రియ

## పక్షవాతంతో బాదపడుతున్న చిన్నారికి "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 23 :మానవతా దృక్పథంతో కష్టాలలో ఉన్న నిరుపేదలకు "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తూ వారి కష్టాలను తీర్చడం కోసం చిరు సహాయం చేయడం జరుగుతుందని ఆర్గనైజేషన్ సభ్యులు నందిపాటి శ్రీరామ్ సునీల్ అన్నారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామం దేవుడు మాన్యంలో నివసిస్తున్న యశ్వంత్ కుమార్ అనే బాబు పుట్టిన ఐదు సంవత్సరాల నుండి పక్షవాతంతో పూర్తిగా మంచానికే అంకితం కావడంతో "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో బాలుడికి బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సునీల్ మాట్లాడుతూ స్నేహితులందరూ కలిసి ఒక ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేసి అనేక విధాలుగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అనారోగ్యాలకు, రోడ్డు ప్రమాద బారిన బాధితులకు,అగ్ని ప్రమాద బాధితులకు తమ వంతు సహాయ సహకారం అందించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని కష్టాల్లో ఉన్న ప్రజలకు తాము అండగా నిలవడం నిజమైన సంతృప్తిని మిగులుస్తుం దన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్గనైజేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు నిజమైన పేదలకు లబ్ధి చేకూరు తున్నాయని పేదవారికి సహాయం అందించడానికి ముందుకు వస్తున్న తమ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. పక్షవాతంతో పూర్తిగా మంచాన పడ్డ బాలుడికి ఆర్థిక సహాయం అందించేం దుకు పలువురు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తల్లి లేనిదే బాలుడు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నాడని కేవలం వచ్చే పెన్షన్ తో తల్లి బాలుడు జీవిస్తున్నారని ఏటువంటి పని చేసుకోలేని ఈ కుటుంబానికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే వారి కష్టాన్ని తీర్చిన వారు అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, చెల్లి అశోక్ కుమార్,బండ్రెడ్డి అంకమ్మరావు, యాశం రాజా రమేష్, బండి శ్రీనివాసరావు, బీమా కోటేశ్వరరావు, కందుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ బాబుని కలిసిన రాజంపేట పార్లమెంట్ కోశాధికారి సీతప్ప




రామసముద్రం.అక్టోబర్ 23 రాయల్ జర్నలిజం. మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట పార్లమెంట్ కోశాధికారి మండల క్లస్టర్ ఇంచార్జ్ సీతప్ప మంత్రి నారా బాబుని మర్యాదపూర్వకంగా బుధవారం విజయవాడలో తన మంత్రి ఛాంబర్ లో కలిసి మండల అభివృద్ధిపై మంత్రితో చర్చించినట్లు ఆయన తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 2019 నుంచి 24 వరకు పార్టీకి అండగా ఉండి సేవలు అందించిన ప్రతి కార్యకర్తకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని త్వరలో రాబోయే నామినేటెడ్ పదవుల్లో పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరాల పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాజంపేట పార్లమెంట్ కోశాధికారి సీతప్ప మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ బాబుని కలవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మా నాయకుడు మంత్రి అయినా కూడా ఎంతో ఆపేయతగా ఎంతో అనురాగంగా దగ్గరికి తీసుకొని కార్యకర్తను పలకరిస్తారని తెలిపారు.

## కమనీయం కళ్యాణం సీతారాముల వారి కళ్యాణోత్సవం

### పుష్పల్లకిపై గ్రామ పురవీధులలో శ్రీ సీతారాములు ఊరేగింపు

### కళ్యాణోత్సవానికి భారీగా హాజరైన భక్తులు



రామసముద్రం అక్టోబర్ 23 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం నందు ఉదయం స్వామివారి ఆలయ శుద్ధి స్వామివారికి అభిషేకం విశేష పూల అలంకరణ,స్వామి అమ్మవార్లకు కైంకర్యములు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కన్నుల పండుగ సీతారాముల వారి కల్యాణోత్సవం అర్చకులు వేదమంత్రాలతో శ్రీ సీతారాముల కళ్యానోత్సవం కనులు పండువగా జరిపించడం జరిగింది.కళ్యానోత్సవం తిలకించడానికి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు స్వామి వారి కళ్యానోత్సవం వీక్షించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచడం జరిగింది.గ్రామ పెద్దలు గ్రామస్థులుచే భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది,శ్రీ సీతారాముల స్వామి వారిని పుష్పల్లకిని విద్యుత్ దీపాలంకరణ చేసి బళ్లారి డ్రమ్స్ చెక్క భజనలతో, పిల్లన గ్రోవి,గెరిగే డ్యాన్సులతో, బాన సంచా వేడుకలతో, స్వామివారి పుష్పల్లకి ముందు రామ కీర్తనలతో పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద లు టి ఆర్ పి యూత్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వామి వారి ఊరేగింపును జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే కొరకై మరలా గ్రామసభలు: ఎమ్మార్వో వెంకటస్వామి



రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల పరిధి గ్రామాలలో పూర్తిగా వి సర్వే జరిగినప్పటికీ తప్పులు చేసుకోవడం చేత రి సర్వే మరోసారి జరగనున్నట్లు మండల తహసిల్దార్ బి వెంకటస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారంప్రభుత్వము వారు గతంలో జరిగిన రీ సర్వేలో తప్పులు చోటుచేసుకొనడం చేత రీ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులు వద్దనుచి వారియొక్క అభ్యంతరములను తీసుకొని వాటిని త్వరితముగా పరిష్కరించవలసినది గా ఆదేశాలు తహసిల్దార్ ఇచ్చినారు. కావున కాకుమాను మండలములో రీ సర్వే పూర్తి ఐయిన గ్రామాలు బోడిపాలెం మరియు కొల్లిమర్ల గ్రామాలు. వాటిలో నిన్న బోడిపా లెం గ్రామములో మరియు బుధవారం కొల్లిమర్ల గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటుచేసినాము. ఈ గ్రామ సభలలో డిప్యూటీ తహసీల్దార్ మరియు మండల సర్వేయర్ గ్రామ సర్వేయర్ మరియు రెవెన్యూ సిబ్బంది హాజరై గ్రామములోని రైతులు వద్దనుండి అభ్యంతరములను స్వీకరించినారు. రెండు రోజులలో మొత్తము 190 అభ్యంతరములు వచ్చినవి తదుపరి వీటిని ప్రభుత్వ ఆదేశముల మేరకు త్వరితగతిన పరిష్కరించుటకు చర్యలు తీసుకొంటామని తెలియ చేశారు.

# ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు - ఏం జరుగుతోంది..!


ఏపీలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత సీఎం చంద్రబాబు ఈ ప్రతిపాదన వ్యతిరేకించారు. ఇప్పుడు ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. డిసెంబర్ నుంచి అన్ని రకాల కనెక్షన్లకు ఈ తరహా మీటర్లు అందుబాటులోకి రానున్నాయి. ఇందు కోసం ప్రత్యేకంగా నియామకాలు చేసి.. వారికి శిక్షణ ఇస్తున్నారు. టార్గెట్లు ఫిక్స్ చేసి స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రారంభించేలా కసరత్తు జరుగుతోంది. ఏపీలో విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ఏర్పాటు పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. రాష్ట్రంలోని పలు డిస్కంలకు ఆదానీ స్మార్ట్ మీటర్లు చేరుకున్నాయి. ఈ మీటర్లను బిగించేందుకు అవసరమైన సిబ్బంది నియామకం కోసం ప్రత్యేకంగా కన్సెల్టెన్సీని ఏర్పాటు చేసారు. ఈ సంస్థ నియామక ప్రక్రియ చేపట్టింది. కాంట్రాక్టు విధనాంలో సిబ్బందిని తీసుకొని వారికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ఎల్టి, హెచ్‌టిలతోపాటు ట్రాన్స్‌ఫార్మర్లను బిగించేందుకు అనుభవం ఉన్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విజయవాడ, ఒంగోలు జిల్లాలకు అవసరమైన సిబ్బందికి ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. ఇపిడిసిఎల్ పరిధిలోని రాజమండ్రిలో ఈ నెల 22వ తేదిన నిర్వహించనున్నారు. ఎంపిక చేసిన జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా మీటర్ల బిగింపు పనులను వీరు చేపట్టనున్నారు.

# ఏపీ, తెలంగాణల్లో సడన్‌గా రైల్వే హెల్ప్‌లైన్లు ఏర్పాటు



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడింది. తుఫాన్‌గా ఆవిర్భవించింది. దీని ప్రభావం ఏపీతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై తీవ్రంగా ఉండబోతోంది. ఉత్తరాంధ్ర సహా ఈ మూడు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. తూర్పు- మధ్య బంగాళాఖాతంలో ఈ తుఫాన్ కేంద్రీకృతమైంది. ఈ తెల్లవారు జామున 5:30 గంటల సమయానికి ఒడిశాలోని పారాదీప్‌కు ఆగ్నేయ దిశగా 520, పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపానికి దక్షిణ ఆగ్నేయ దిశగా 610, బంగ్లాదేశ్‌లోని ఖేపుపారాకు ఆగ్నేయ దిశగా 610 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈ తుఫాన్ గురువారం అర్ధరాత్రి లేదా శుక్రవారం తెల్లవారు జామున ఒడిశాలోని పూరీ- పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ఐలండ్ మధ్య తీరం దాటనుంది. బాలాసోర్ సమీపంలో గల ధర్మా పోర్ట్ వద్ద తీరాన్ని తాకుతుందనే అంచనాలు ఉన్నాయి. ఆ సమయంలో 140 నుంచి 160 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దీని ప్రభావం వల్ల బుధవారం నుంచి 25వ తేదీ వరకు ఉత్తరాంధ్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయి. బలమైన ఈదురుగాలులు వీస్తాయి. ప్రత్యేకించి ఒడిశాలో అతి భారీ వర్షాలు పడనున్నాయి. ఇప్పటికే అక్కడ సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఎగిసిపడుతున్నాయి. తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులు అప్రమత్తం అయ్యారు. ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాల మీదుగా రాకపోకలు సాగించే రైళ్లను రద్దు చేశారు. మొత్తంగా 197 రైళ్లు రద్దయ్యాయి. తుఫాన్ తీవ్రత పెరుగుతున్న కొద్దీ ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. భారీ సంఖ్యలో రైళ్లు రద్దయిన కారణంగా ప్రయాణికుల సౌకర్యం కోసం ఏపీ, తెలంగాణల్లోని పలు రైల్వే స్టేషన్లల్లో ముందుజాగ్రత్త చర్యలను చేపట్టారు దక్షిణ మధ్య రైల్వే అధికారులు. ఇందులో భాగంగా 17 స్టేషన్లల్లో హెల్ప్ లైన్ కేంద్రాలను నెలకొల్పారు. వాటి నంబర్లను వెల్లడించారు. హైదరాబాద్ (నాంపల్లి) 9063330400, సికింద్రాబాద్- 040-27786140, 040-27786170, ఖాజీపేట్- 070-27782660, 0870-2576430, ఖమ్మం- 7815955306, వరంగల్- 9063324898, సామర్లకోట- 088- 42327010, నెల్లూరు- 0861- 2345863, విజయవాడ- 0866- 2576924 నంబర్లతో హెల్ప్ లైన్లు ఏర్పాటయ్యాయి. రాజమండ్రి- 0883-2420541, అనకాపల్లి- 7569305669, ఏలూరు- 7569305268, గూడూరు- 08624- 250795, ఒంగోలు- 8592280306, తిరుపతి- 6302216220, రేణిగుంట- 9949198414, డోన్- 7815915535 నంబర్లతో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

# ఇండియాలో రాజధాని, వందేభారత్‌కన్నా వేగంగా వెళ్లే ఏకైక రైలు



అమరావతి : మనదేశంలో రాజధాని, శతాబ్ధి, తేజస్, వందేభారత్ లాంటి లగ్జరీ రైళ్లు నడుస్తుంటాయి. వీటిల్లో ఛార్జీలు కూడా చాలా అధికం. అందుకు తగ్గట్లుగానే అవి వేగంగా ప్రయాణిస్తుంటాయి. ఈ తరహాలోనే నడిచే రైలు ఒకటి మనదేశంలో ఉంది. దీన్ని కామన్ మ్యాన్ రాజధాని ఎక్స్ ప్రెస్ అని పిలుస్తుంటారు. ఛార్జీలు మాత్రం ప్యాసింజర్ రైలు ఛార్జీలంతే ఉంటాయి. అదే దీని ప్రత్యేకత. ఆ రైలు ఏదంటే న్యూఢిల్లీ-పాట్నా రాజేంద్రనగర్ టెర్మినల్ మధ్య నడుస్తున్న సంపూర్ణ క్రాంతి ఎక్స్ ప్రెస్. దాన్నిగురించిన వివరాలు తెలుసుకుందాం.


**జయప్రకాష్ నారాయణ్ పేరు పెట్టారు**

సంపూర్ణ క్రాంతి రైలును 2002 ఫిబ్రవరి 16వ తేదీన ప్రవేశపెట్టారు. దీనికి లోక్ నాయక్ జైప్రకాష్ నారాయణ్ పేరు పెట్టారు. తక్కువ ధరలో అత్యంత వేగంగా తీసుకువెళ్లే రైలుగా పేరు తెచ్చుకుంది. వాజ్ పేయి హయాంలో రైల్వేమంత్రిగా పనిచేసిన ప్రస్తుత బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ రైలును ప్రవేశపెట్టారు. బీహార్ రాష్ట్ర ప్రజలందరి మొదటి ఎంపిక ఈ రైలే. టికెట్ల బుకింగ్ అలా తెరిచారో లేదో వెంటనే వెయిటింగ్ లిస్టులోకి వెళ్లిపోతుంది. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడిచే ఈ రైలు న్యూఢిల్లీ నుంచి పాట్నా మధ్య ఉన్న 1001 కిలోమీటర్ల దూరాన్ని 13 గంటల్లోపే చేరుకుంటుంది. న్యూఢిల్లీ నుంచి కాన్పూర్, మీర్జాపూర్, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్ మీదుగా పాట్నాలోని రాజేంద్రనగర్ టెర్మినల్ చేరుకుంటుంది.

**రాజధాని ఎక్స్ ప్రెస్ కు పట్టే సమయమే**

ప్రజల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో హాల్టింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచారు. రాజధాని ఎక్స్ ప్రెస్ కూడా న్యూఢిల్లీ నుంచి పాట్నా చేరుకోవడానికి దాదాపుగా అంతే సమయం పడుతోంది. కానీ ఛార్జీలు అధికంగా ఉంటాయి. సంపూర్ణ క్రాంతి ఎక్స్ ప్రెస్ బయలుదేరిన తర్వాత ఎక్కడా ఆలస్యం కాదు. ప్రధానమైన స్టేషన్లలో ఐదు నిముషాలు, కొన్ని స్టేషన్లలో రెండు నిముషాలు మాత్రమే ఆగుతుంది. బీహార్ ప్రజలంతా దీన్ని రాజధాని ఎక్స్ ప్రెస్, వందేభారత్, శతాబ్ది రైళ్లతో పోలుస్తారు. ఈ తరహా రైలును దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య కూడా ప్రవేశపెట్టాలని ప్రయాణికుల నుంచి డిమాండ్ వస్తోంది. అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# మొన్న డ్వాక్రా..నిన్న ఐటి.. నేడు డ్రోన్.. చంద్రబాబు ఆలోచనకు హ్యాట్సాఫ్




అమరావతి : ఇండియన్ మోస్ట్ సీనియర్ లీడర్ నారా చంద్రబాబు నాయుడు. రాజకీయాల్లో ప్రతి నాయకుడికి విభిన్న పార్శ్యాలు ఉంటాయి. రాజకీయంగా చాలా రకాల విమర్శలు ఉంటాయి. అపవాదులు వస్తాయి. అవి సర్వసాధారణం కూడా. అయితే చంద్రబాబుపై అనుకూలతలు అధికం. ఆయన లెక్క వేరేగా ఉంటుంది. ఆలోచన ముందు తరానికి ప్రయోజనం చేకూర్చేలా ఉంటుంది. 20 సంవత్సరాల ముందు చూపుతో ఆయన ఆలోచనలు ఉంటాయి. ప్రస్తుతం ఏడు పదుల వయసులో ఉన్న ఆయన..తరగని ఉత్సాహంతో పనిచేస్తున్నారు. రాష్ట్రానికి ఏదో చేయాలన్న తపన ఆయనలో కనిపిస్తోంది. అయితే మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా.. మిగతా రాష్ట్రాల సీఎంల ఆలోచనలకు ఏమాత్రం పోలిక లేని స్థాయిలో ఆయన విజన్ ఉంటుంది. ఒక డ్వాక్రా సంఘాల స్వయం ఉపాధి ఆలోచన అయినా.. హైదరాబాదులో ఐటి అభివృద్ధి అయినా..ఆయన ముందస్తు ఆలోచనలు మంచి ఫలితాలు ఇచ్చాయి. ఈరోజు దేశంలోనే హైదరాబాద్ మహానగరం వైపు అందరి చూపు ఉందంటే.. అందుకు ముమ్మాటికీ కారణం చంద్రబాబు. ఐటీ కి హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్ గా మారిందంటే దాని వెనుక చంద్రబాబు దార్శనికత ఉంది. గతంలో ఆ స్థానంలో బెంగళూరు ఉండేది. దానిని మైమరిపిస్తూ హైదరాబాద్ ఐటీ కి స్వర్గధామం గా నిలిచింది. అయితే అది ఇప్పటికి ఇప్పుడు సాధ్యమయ్యేది కాదు. అది చంద్రబాబు వేసిన పునాది వల్లే సాధ్యమైంది.

**నవ్యాంధ్రప్రదేశ్ కు తొలి సీఎంగా**

తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. తన తొలి ఐదేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పెట్టుబడులకు స్వర్గ ధామంగా ఏపీని మార్చాలని భావించారు. చాలా పరిశ్రమలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలని భావించారు. కానీ అనుకున్న స్థాయిలో అది సాధ్యం కాలేదు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కలేదు. హైదరాబాద్ అంత ఈజీగా ఏపీ ఐటి పరంగా అభివృద్ధి జరిగే ఛాన్స్ కనిపించలేదు. అందుకే చంద్రబాబులో సరికొత్త ఆలోచన వచ్చింది. అదే ఏపీని డ్రోన్ హబ్ గా మార్చాలన్నది చంద్రబాబు ప్లాన్ గా మారింది.

**డ్రోన్ అవసరాన్ని గుర్తించి**

మనిషి దైనందిన జీవితంలో డ్రోన్ అవసరం ఇప్పుడు ఏర్పడింది. వ్యవసాయంలో రసాయనాలను పిచికారి చేయాలన్నా, ఒక వస్తువు సులువుగా వినియోగదారుడికి చేరాలన్నా.. ఇలా ప్రతి అవసరానికి డ్రోన్ కీలకంగా మారింది. అందుకే ఆ డ్రోన్ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరచవచ్చున్నది చంద్రబాబు ఆలోచన. అందుకే అంతర్జాతీయ స్థాయిలో డ్రోన్ సదస్సును విజయవాడలో ఏర్పాటు చేశారు. ఏపీ డ్రోన్ హబ్ గా మార్చే ప్రయత్నంలో ఒక ముందడుగు వేశారు. ఈ సదస్సులో డ్రోన్ల సాయంతో ఏయే రంగాలకు ఎలాంటి సేవలు అందించ వచ్చు.. చేసి చూపించారు. డ్రోన్లకు ఉన్న మార్కెట్, ఆ రంగానికి ఉన్న భవిష్యత్తు ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేశారు. రానున్న రోజుల్లో డ్రోన్లు కీలక భూమిక పోషించే అవకాశం ఉండడంతో.. అటువైపుగా దృష్టిపెట్టారు చంద్రబాబు. ఐటీ హబ్ మాదిరిగానే.. డ్రోన్ హబ్ గా ఏపీ తీర్చిదిద్దేందుకు చాలా కృషి చేస్తున్నారు. మరి ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# గ్యాంగ్‌స్టర్ ఛోటా రాజన్‌కు బెయిల్ మంజూరు చేసిన కోర్టు

న్యూఢిల్లీ : 2001లో జరిగిన జయశెట్టి హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న గ్యాంగ్‌స్టర్ ఛోటా రాజన్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో అతడిని దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు విధించారు. అయితే ఇప్పుడు కోర్టు శిక్షను సస్పెండ్ చేసింది. జస్టిస్ రేవతి మోహితే డేరే, జస్టిస్ పృథ్వీరాజ్ చవాన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ అతనికి లక్ష రూపాయల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో రాజన్‌కు జీవిత ఖైదును సస్పెండ్ చేస్తూ బుధవారం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే మరో క్రిమినల్ కేసులో ఛోటా రాజన్ జైలులోనే ఉండనున్నాడు. సెంట్రల్ ముంబైలోని గామ్‌దేవిలో ఉన్న గోల్డెన్ క్రౌన్ హోటల్ యజమాని జయ శెట్టి. ఈ కేసులో ముంబైలోని ఎంసీఓసీఏ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఎంఎం పాటిల్.. రాజన్‌ను దోషిగా తేల్చారు. ఛోటా రాజన్ గ్యాంగ్ నుండి బలవంతపు బెదిరింపులను ఎదుర్కొన్న జయ శెట్టిని హోటల్ మొదటి అంతస్తులో మే 4, 2001న ఇద్దరు ముఠా సభ్యులు కాల్చిచంపారు. ఛోటా రాజన్ గ్యాంగ్ నుంచి బెదిరింపుల బెదిరింపుల సమాచారం అందుకున్న హోటల్ యజమానికి పోలీసు రక్షణ కల్పించారు. అయితే దాడికి రెండు నెలల ముందు శెట్టి అభ్యర్థన మేరకు అతని భద్రతను ఉపసంహరించుకున్నారు. ఛోటా రాజన్ పేరు రాజేంద్ర సదాశివ్ నికల్జే. ఆయన 1960 జనవరి 13న జన్మించారు. 2001లో గ్రాంట్ రోడ్‌లోని గోల్డెన్ క్రౌన్ హోటల్‌లో

డిమాండ్ చేసిన డబ్బును చెల్లించడానికి నిరాకరించినందుకు జయ శెట్టిని రాజన్ అనుచరులు కాల్చి చంపారు. రాజన్ గ్యాంగ్ రవి పూజారి ద్వారా జయశెట్టి నుండి 50 కోట్ల రూపాయలు డిమాండ్ చేసింది. ఈ కేసులోని ఇతర నిందితులు అజయ్ మోహితే, ప్రమోద్ ధోండే, రాహుల్ పావ్‌సారేలను 2013లో దోషులుగా తేలి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. అదే సమయంలో ఇటీవల ఛోటా రాజన్‌కు శిక్ష పడింది. అతడిని ఇండోనేషియాలో అరెస్టు చేసి 2015 అక్టోబర్‌లో భారతదేశానికి తీసుకువచ్చారు. అప్పటి నుండి అతను న్యూఢిల్లీలోని తీహార్‌లోని జైలు నంబర్ టూలో ఉన్నాడు. ఈ సెల్ హై సెక్యూరిటీ నిఘాలో ఉంటుంది. ఒకప్పుడు దావూద్ ఇబ్రహీంతో సన్నిహితంగా మెలిగిన ఛోటా రాజన్.. 1993 ముంబై వరుస పేలుళ్ల తర్వాత దావూద్ గ్యాంగ్ నుంచి విడిపోయాడు.

# సముద్ర గర్భంలో ఇంటర్నెట్ కేబుళ్లు.. తెగిపోతే ఎలా రిపేర్ చేస్తారో తెలుసా?

అమరావతి : ప్రపంచంలో డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థ 99 శాతం సముద్రగర్భంలోని కేబుళ్లపై ఆధారపడి ఉంటుంది. వీటిద్వారానే సమాచారం ప్రసారం అవుతోంది. ఫైబర్ కేబుళ్లను సముద్రమార్గలంలో వేయడం ద్వారా సాంకేతికత ప్రసారం జరుగుతోంది. భూమిపై విస్తరించి ఉన్న మహా సముద్రాలన్నింటిలో కలిపి 14 లక్షల కిలోమీటర్ల పొడవైన టెలి కమ్యూనికేషన్ కేబుళు ఉన్నాయి. వాటిని సరళ రేఖగా పేరిస్తే సూర్యుని వ్యాసం అంత పొడవుగా కనిపిస్తాయట. ఇంత పొడవుడే కేబుళ్లు సైజులో కేవలం 2 సెంటీమీటర్ల వ్యాసంతో మాత్రమే ఉంటాయి. ఈ కేబుల వ్యవస్థలో లోపాలు సరిచేయడం, వాటిని నిరంతరం పర్యవేక్షించడం 19వ శతాబ్దం మధ్య నుంచే మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ వ్యవస్థ విస్తరిండచం అప్‌డేట్ చేయడం జరుగుతూనే ఉంది. సముద్రగర్భంలో ఈ కేబులింగ్ వ్యవస్థ అనేక శాస్త్రీయ ఆవిష్కరణలకు కారణమైంది. సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది. మన రోజువారీ జీవితం, ఆదాయం, ఆరోగ్యం, భద్రత ఇలా అన్ని అంశాలకూ ఇంటర్నెట్‌పై ఆధారపడడం పెరిగింది. దీనికోసం క్లిష్టమైన సముద్రగర్భంలోని కేబుళ్ల నెట్‌వర్క్‌పై ఆధారపడాల్సిందే మరి ఇవి పాడైనా.. తెగిపోయినా ఏమవుతుంది. ఎప్పుడైనా జరిగిందా.. జరిగితే తలెత్తే పరిణమాలు ఏంటి.. మరమ్మతులు ఎలా చేస్తారు అనేవి తెలుసుకుందాం.

**వాటికవే మరమ్మతు**

చాలా వరకు గ్లోబల్ నెట్‌వర్క్‌లు ఏవైనా సమస్యలు వస్తే మరమ్మతులు చేసుకోగలవు అని సముద్రగర్భ వ్యవస్థలపై తీవ్రమైన పరిణామాలను చూసే ప్రభావాన్ని అధ్యయనం చేసే ఇటర్నేషనల్ కేబుల్ ప్రొటెక్షన్ కమిటీ మెరైన్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ మైక్‌క్లేర్ తెలిపారు. ఈ గ్లోబల్ గ్రిడ్‌కు ఏటా 150 నుంచి 200 వరకు సమస్యలు తలెత్తుతున్నాయని, 14 లక్షల కిలోమీటర్ల పొడవైన వ్యవస్థలో ఈ సమస్యలు చాలా చిన్నవని పేర్కొన్నారు. నష్టం కూడా తక్కువే అని తెలిపారు. 19వ శతాబ్దంలో ట్రాన్స్ - అట్లాంటిక్ కేబుళ్లు వేయడం ప్రారంభించినప్పటి నుంచి తీవ్రమైన పర్యావరణ ముప్పులబారిన పడ్డాయి. సముద్రగర్భంలో వచ్చే అగ్ని పర్వతాల విస్పోటనాల నుంచి తుపాన్లు, వరదల వరకు ఈ కేబుల్ వ్యవస్థను చాలాసార్లు దెబ్బతీశాయి. అయితే కేబుళ్లకు సహజసిద్ధంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా జరిగిన నష్టం చాలా తక్కువ. ప్రపంచంలో



70 నుంచి 80 శాతం వరకు కేబల్ ప్రమాదాలు మానవ చర్యలతోనే ముడిపడ్డాయి.

**అందుబాటులో ఆర్మీ రిపేర్ షిప్‌లు**

కేబుల్ వ్యవస్థకు సముద్రగర్భంలో ఏమైనా సమస్య తలెత్తితే వెంటనే రిపేర్ చేయడానికి షిప్‌లను పంపిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ఈనౌకలన్నీ వాటి బేస్‌ల నుంచి 10 నుంచి 12 రోజుల్లో చేరుకునేలా వ్యూహాత్మకంగా క లిపి ఉంచుతారు అని ల్యాటె సబ్‌మెరైన్ నెట్‌వర్క్ మారిటైమ్ ఆపరేషన్స్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ మిక్ మెక్ గవర్న్ తెలిపారు. మరోవైపు చాలా దేశాలు ప్రత్యామ్నాయ కేబుళ్లను, బ్యాండ్‌విడ్త్‌ను నిర్వహిస్తుంటాయి. అవసరమైనదానికంటే ఎక్కువగా వీటిని అందుబాటులో ఉంచుతాయి. కేబుల్ డ్యామేజీ అయినప్పుడు వెంటనే మిగిలినవి పనిచేస్తాయి. దీనినే సిస్టమ్ రిడండెన్సీ అంటారు. దీనికారణంగా సముద్రగర్భంలో కేబుళ్లు పాడైన విషయం కూడా చాలా మందికి తెలియదు. 2006లో వచ్చిన భూకంపం కారణంగా దక్షిణ చైనా సముద్రంలో డజన్ల కొద్దీ కేబుళ్లు దెబ్బతిన్నాయి. కానీ, వాటిల్లో చాలా వరకు అందుబాటులోనే ఉన్నాయి. పాడైన భాగానికి మరమ్మతులు చేసేందుకు గ్రాప్లింగ్ హుక్ ద్వారా పైకి తీసి కేబుల్ కట్ చేస్తారు. వదులుగా ఉన్న చివరి భాగాన్ని ఉపరితలానికి తీసుకువస్తారు. పాడైన భాగాన్ని నౌకలో ఓ గదికి తీసుకొచ్చి లోపాలు గుర్తిస్తారు. తర్వాత రిపేర్ చేసి నౌక నుంచి తీఆరానికి సిగ్నల్ పంపి పరీక్షించి సీల్ వేస్తారు. మరమ్మతు చేసిన కేబుళ్లను తిరిగి నీటిలోకి దింపుతారు. నౌకలు ఎక్కువగా తిరిగే సముద్రమార్గాల్లో వాటిని కందకాల్లో పూడ్చిపెడతారు.

# కాశీ వెళ్లొస్తానని చెప్పి.. చిట్టీల పేరుతో రెండు కోట్లు టోకరా..?




అమరావతి : అనంతపురం జిల్లా గుత్తిలో చిట్టీల పేరుతో సుమారు రెండు కోట్ల వరకు టోకరా వేశాడు ఓ ప్రబుద్ధుడు. తాము మోసపోయామని ఆలస్యంగా తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటూ గుత్తి పోలీసులను ఆశ్రయించారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని బండగెరికి చెందిన బాలకృష్ణ.. గత 20 ఏళ్లుగా గుత్తి పట్టణంలో నివాసం ఉంటున్నాడు. పట్టణంలోనే హెూల్సేల్ వ్యాపారం చేస్తూ.. చిట్టిల వ్యాపారం కూడా చేసేవాడు. మొదట్లో నమ్మకంగానే చిట్టీలు పాడుకున్న వారికి డబ్బులు తిరిగి చెల్లించేవాడు. నమ్మకంగా ఉండడంతో చాలా మంది బాలకృష్ణ దగ్గర లక్షల్లో చిట్టీలు కట్టడం మొదలుపెట్టారు. అలా లక్షల్లో చిట్టీలు కాస్త కోట్లకు పెరిగింది. దీంతో దుర్బుద్ధి పుట్టిన చిట్టీల వ్యాపారి బాలకృష్ణ రెండు కోట్ల రూపాయల చిట్టీల డబ్బుతో పరారై టోకరా పెట్టాడు. ఇరవై రోజుల నుంచి బాలకృష్ణ కనిపించకపోవడం..ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ పెట్టడంతో బాధితులకు అనుమానం వచ్చింది. 20 రోజుల క్రితం వారణాసి వెళ్లి వస్తానని చెప్పిన బాలకృష్ణ తిరిగి రాకపోవడంతో తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమంటూ గుత్తి పోలీసులను ఆశ్రయించారు. దాదాపు 300 మంది బాధితుల నుంచి సుమారు రెండు కోట్ల రూపాయల వరకు చిట్టీల డబ్బులు వసూలు చేసి బాలకృష్ణ పరారైనట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టీ డబ్బులు అడిగిన వారికి ప్రామిసరీ నోట్లను రాసిచ్చాడని గత నెల 29వ తేదీన వారణాసి వెళ్లి వచ్చాక అందరి డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పిన బాలకృష్ణ.. తిరిగి రాకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఫార్చ్యూనర్ కారులో భారీ అగ్నిప్రమాదం.. యువకుడు సజీవదహనం

అమరావతి : ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఫార్చ్యూనర్ కారులో అగ్నిప్రమాదం సంభవించి ఓ యువకుడు సజీవదహనమయ్యాడు. రోడ్డుకు 100 మీటర్ల దూరంలో కారు కనిపించడంతో కారుకు నిప్పంటించి హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. వారి స్నేహితులే హత్య చేశారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గ్రేటర్ నోయిడాలోని దాద్రీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోట్ పుల్ నాగ్లా సమీపంలో ఫార్చ్యూనర్ కారులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటల్లో కారులో కూర్చున్న యువకుడు కాలి బూడిదయ్యాడు. వాహనంలోంచి మంటలు రావడంతో స్థానికులు అక్కడికి చేరుకుని ఫార్చ్యూనర్‌లో ఉన్న యువకుడిని బయటకు తీయడానికి ప్రయత్నించినా బయటకు తీయలేక పోవడంతో సజీవదహనం అయ్యి చనిపోయాడు. ఇకపోతే చనిపోయిన ఆ యువకుడిని సంజయ్ యాదవ్‌గా గుర్తించారు. అతను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. అతను ఘజియాబాద్‌లోని నెహ్రూ నగర్‌లో నివాసం ఉండేవాడు. ఫార్చ్యూనర్‌ను రోడ్డుకు 100 మీటర్ల దూరంలో నిలిపి ఉండడంతో సంజయ్ హత్యకు గురై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ విషయమై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అయితే,



ఆభరణాల విషయంలో సంజయ్ యాదవ్ తన స్నేహితులతో గొడవ పడుతున్నాడని, అందుకే సంజయ్‌ను సజీవ దహనం చేసి చంపారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పేర్లు వెల్లడించిన తర్వాత ఏ కేసు విషయంలో మరింత మందిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# దీపావళి పండగకు ఈ మార్గంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్!



అమరావతి : భారత రైల్వే శాఖ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎన్నో చర్యలు చేపడుతూనే ఉంది. విజయవంతంగా నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రాంతాలకు విస్తరిస్తోంది. సెమీ–హై స్పీడ్, ఆధునిక సౌకర్యాలతో ఈ రైలు రైల్వేల గుర్తింపుగా మారుతోంది. ఇప్పటి వరకు చైర్‌కార్‌తో నడిచే వందేభారత్‌ను చిన్న రూట్లలో నడిపేవారు. స్లీపర్ వందేభారత్ వచ్చాక ఇప్పుడు లాంగ్ రూట్లలో కూడా నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఎపిసోడ్‌లో ఇప్పటి వరకు వందే భారత్ మరో మార్గంలో నడిపేందకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ వందే భారత్‌ను ప్రత్యేక రైలుగా నడుపుతున్నారు. ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్‌లో కాకుండా చైర్ కార్‌లో ఉన్నప్పటికీ, దీపావళి, ఛత్‌ల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ %–% పాట్నాల మధ్య వందే భారత్‌ను నడపాలని నిర్ణయించారు. పండుగల సందర్భంగా రద్దీని నియంత్రించేందుకు ఈ మార్గంలో వందేభారత్‌ను ప్రత్యేక రైలుగా నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. దేశంలోనే అతి పొడవైన రైల్వే మార్గం. వందే భారత్, న్యూఢిల్లీ, వారణాసి మధ్య నడుస్తుంది. అయితే ఢిల్లీ నుంచి పాట్నా వరకు ప్రత్యేక రైలుగా నడిచే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అత్యంత పొడవైన మార్గంలో నడుస్తుంది.

**ఈ రైలు 994 కి.మీ**

ఢిల్లీ– పాట్నా మధ్య నడిచే వందే భారత్ ప్రత్యేక రైలు దాదాపు 11.5 గంటల్లో 994 కి.మీ. ప్రత్యేక రైలు ఢిల్లీ %–% పాట్నా మధ్య 8 రౌండ్లు నడవనుంది. టైమ్ టేబుల్ గురించి మాట్లాడినట్లయితే, ఈ రైలు 30 అక్టోబర్, 1 నవంబర్, 3 నవంబర్, 6 నవంబర్‌లలో న్యూఢిల్లీ నుండి పాట్నాకు నడుస్తుంది. మరోవైపు, ఈ రైలు పాట్నా నుండి అక్టోబర్ 31, నవంబర్ 2, నవంబర్ 4, నవంబర్ 7 తేదీలలో నడుస్తుంది.

**రైలు సమయ పట్టిక**

ఈ ప్రత్యేక రైలు (02252) న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుండి ఉదయం 8:25 గంటలకు బయలుదేరి రాత్రి 8 గంటలకు పాట్నా చేరుకుంటుంది. ఈ మార్గంలో రైలు కాన్పూర్ సెంట్రల్, ప్రయాగ్‌రాజ్, పండిట్ వద్ద ఆగుతుంది. తిరుగు ప్రయాణంలో, ఈ రైలు పాట్నా జంక్షన్ నుండి ఉదయం 7:30 గంటలకు బయలుదేరి సాయంత్రం 7 గంటలకు న్యూఢిల్లీ చేరుకుంటుంది.

**ఈ రైలు ఛార్జీలు:**

పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ రైలు ఛార్జీలను కూడా అలాగే ఉంచారు. ఢిల్లీ నుంచి పాట్నా వరకు నడిచే ఈ ప్రత్యేక వందే భారత్ రైలులో చైర్ కార్ ధర రూ..2,575, కాగా, ఏసీ ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ.4655.


# మోదీ థంబ్సప్.. పుతిన్, జిన్‌పింగ్ మాటామంతి : బ్రిక్స్ విందులో సరదాగా అగ్రనేతలు



న్యూఢిల్లీ : రష్యా ఆతిథ్యమిస్తోన్న బ్రిక్స్ సదస్సు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సదస్సుకు హాజరయ్యేందుకు కజన్ ప్రాంతానికి వచ్చిన ప్రపంచ నేతలకు అధ్యక్షుడు పుతిన్ రాత్రి విందు ఇచ్చారు. దానిలోభాగంగా సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. భారత ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్యలో పుతిన్ కూర్చొని సంగీతాన్ని ఆస్వాదించారు. అలాగే ఈ ముగ్గురు నేతలు ఒక దగ్గర నిల్చొని ఉన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. అప్పుడు పుతిన్, జిన్‌పింగ్ ముచ్చటిస్తుండగా.. మోదీ తన ఎదురుగా ఉన్న ఎవరినో 'థంబ్సప్' అంటూ పలకరించారు. రెండో ప్రపంచయుద్ధం నుంచి రష్యాలో అత్యంత ప్రజాదరణ పొందిన కలింక అనే ఒక జానపద గీతాన్ని ఈసందర్భంగా ప్రదర్శించారు. ఇక, బ్రిక్స్ సదస్సుకు అనుబంధంగా మోదీ పలువురు నేతలతో చర్చలు జరుపుతున్నారు. ఇజ్రాయెల్–ఇరాన్ మద్దతున్న గ్రూపులు హమాస్, హెజ్‌బొల్లాల మధ్య భీకరపోరు జరుగుతోన్న తరుణంలో ఇరాన్ నూతన అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిర పరిస్థితులపై భారత ప్రధాని తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఛాబహార్ ఓడరేవు, అంతర్జాతీయ రవాణా కారిడార్ వంటి కీలకాంశాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడం గురించి ఇరువురు చర్చించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, మోదీ ఈరోజు ద్వైపాక్షికంగా భేటీ కానున్నారు. ఈవిషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేకరులకు ధ్రువీకరించారు. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఈ భేటీ జరగనుంది.

# కమలాహారిస్‌కు బిల్‌గేట్స్ భారీ విరాళం..!

న్యూఢిల్లీ : మరో రెండు వారాల్లో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ డెమొక్రటిక్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈక్రమంలో కమలాహారిస్‌కు మద్దతిచ్చే ఓ ఎన్జీఓకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ భారీ మొత్తంలో విరాళం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి వార్తా పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. అమెరికాలో జరగనున్న ఎన్నికల్లో బిల్‌గేట్స్ ఎవరికి మద్దతు ఇస్తున్నారనే విషయాన్ని ఆయన ఇప్పటివరకు బహిరంగంగా ప్రకటించలేదు. అయితే డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఆయన తన సన్నిహితుల వద్ద ఆందోళన వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఆయన కమలాహారిస్‌కు మద్దతు ఇస్తున్న 'ఫ్యూచర్ ఫార్వర్డ్' ఎన్జీవో సంస్థకు 50 మిలియన్ డాలర్లు (రూ.420 కోట్లు) విరాళంగా ఇచ్చినట్లు సమాచారం. దీనిపై బిల్‌గేట్స్ స్పందిస్తూ ఈ ఎన్నికలు చాలా భిన్నమైనవని అభివర్ణించారు. 'ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడం, పేదరికాన్ని తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణంలో మార్పులు తెచ్చేందుకు కృషి చేసేవారికి నేను మద్దతు ఇస్తాను. రాజకీయ నాయకులతో పనిచేసిన సుదీర్ఘ అనుభవం నాకు ఉంది. అయితే ఈ ఎన్నికలు చాలా భిన్నమైనవి' అని ఆయన ఓ వార్తాసంస్థతో పేర్కొన్నారు. మరోవైపు.. ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలిగి హారిస్‌కు మద్దతివ్వటాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మెలిండా ఫ్రెంచ్ గేట్స్ హారిస్‌కు మద్దతిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.



**ప్రజాస్వామ్యానికి ట్రంప్ ప్రమాదకరం..**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అధ్యక్షుడు జోబైడెన్ విమర్శించారు. న్యూహాంప్‌షైర్‌లోని కాంకార్డ్‌లోని డెమొక్రటిక్ ప్రచార కార్యాలయంలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు. 'రాజకీయంగా ట్రంప్‌ను లాక్ చేయాలి. ట్రంప్ అమెరికా రాజ్యాంగంలోని భద్రతలను విస్మరించాలనుకుంటున్నారు. డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌ను ట్రంప్ ఓడిస్తే మన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది' అని బైడెన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 'లాక్ హిమ్ అవుట్' అంటూ నినదించారు. 2016లో జరిగిన అధ్యక్ష ఎన్నికల రేసులో రిపబ్లికన్ నుంచి ట్రంప్, డెమొక్రటిక్ అభ్యర్థిగా హిల్లరీ క్లింటన్ ఉన్నారు. ఆ సమయంలో 'లాక్ హర్ అప్' అంటూ ట్రంప్ మద్దతుదారులు నినాదాలు చేశారు. దాన్ని ఉద్దేశిస్తూ తాజాగా బైడెన్ లాక్ హిమ్ అవుట్ అంటూ పేర్కొన్నారు.

# మరో రైలు ప్రమాదం.. పట్టాలు తప్పిన లోకమాన్య తిలక్ - షాలిమార్ ఎక్స్‌ప్రెస్..



న్యూఢిల్లీ : భారతీయ రైల్వేలో ఇటీవల చోటుచేసుకుంటున్న ప్రమాదాలు ప్రయాణీకులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా రైల్వేలో మరో ప్రమాదం జరిగింది. మంగళవారం రోజున లోకమాన్య తిలక్–షాలిమార్ ఎక్స్‌ప్రెస్ మూడు కోచ్‌లు పట్టాలు తప్పాయి. లోకమాన్య తిలక్–షాలిమార్ ఎక్స్‌ప్రెస్ (18029) ముంబైలోని లోకమాన్య తిలక్ టెర్మినస్ నుంచి బయలుదేరి పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్‌కు వెళ్తుండగా.. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సమీపంలోని కలమ్నా స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే రైల్వే సిబ్బంది, అధికారులు ఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ప్రస్తుతం ఘటన స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు అయినట్లు సమాచారం లేదు. నివేదికల ప్రకారం.. రైలులోని ఎస్ 1, ఎస్ 2, పార్శిల్ కోచ్ పట్టాలు తప్పాయి. ఈ ఘటనపై సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే సీనియర్ అధికారి దిలీప్ సింగ్ ఏఎన్ఐ వార్తాసంస్థతో మాట్లాడుతూ.. 'రైలు నెంబర్ 18029 సీఎస్ఎంటీ షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు కోచ్‌లు ఎస్2, పార్శిల్ వ్యాన్ నాగ్‌పూర్ సమీపంలోని కలమ్నా స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పాయి. ఈ సంఘటనలో ప్రయాణీకులెవరూ గాయపడలేదు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు రైల్వే యంత్రాంగం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. రైల్వే అడ్మినిస్ట్రేషన్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. ప్రయాణికులకు ప్రాథమిక సౌకర్యాలను అందించడం ప్రారంభించింది" అని తెలిపారు.

# చరిత్రలో కలుస్తున్న 'తిరుపతి గుర్తులు'..!



అమరావతి :తిరుపతి ఆధ్యాత్మిక నగరానికి 893 సంవత్సరాల చరిత్ర ఉంది. 1130 ఫిబ్రవరి 24వ తేదీ శ్రీవైష్ణవ సన్యాసి భగవద్ రామానుజాచార్యులు తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయాన్ని దగ్గర ఉండి నిర్మాణం చేయించారనేది చరిత్ర. ఆ వాసనలు పదిలంగా ఉన్నప్పటికీ నగరంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా, పట్టణాలు నగరాలుగా కొత్త హంగులు సంతరించుకుంటున్నాయి. తిరుపతి నగరానికి కొండగుర్తులు సింరాగంలా ఉండేవి. పట్టణంలో కొండగుర్తులు చరిత్రలో కలిసిపోతున్నాయి. ఆ స్థానంలో పిల్లర్ నంబర్లు తెరమీదకు వచ్చాయి. హైదరాబాద్ తరువాత తిరుపతికి కూడా ఆ వాసనలు సోకాయి. దశాబ్దాలుగా తిరుపతిలో అభివృద్ధి నత్తనడకన అనడం కంటే, నామమాత్రం అని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్, ఆ తరువాత విజయవాడలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు అందుబాటులోకి వచ్చాయి. ఆలస్యంగా అయినా సరే, ఆ తరహా కొత్తదనం తిరుపతిలో కూడా అందుబాటులోకి వచ్చింది. 2014 తరువాతే తిరుపతి నగరం ఆధునిక సొబగులు దిద్దుకోవడం ప్రారంభించింది. కోవిడ్ వల్ల ఆలస్యం జరిగినా, పనులు పూర్తయ్యాయి. అంతకుముందు. తిరుపతి నగరంలో చెరగని గుర్తులు కొన్ని ఉన్నాయి. కరకంబాడి నుంచి తిరుపతికి వచ్చే మార్గంలో ఎస్వీ పూర్ హోం దాటగానే రోడ్డుకు ఇరుపక్కలా రెండు మద్దిమాన్లు (భారీ చెట్లు) ఉండేవి. కాస్త ముందుకు వస్తే, ఎస్బీఐ ఎదురుగా ఒంటి మద్దిమాను ఉండేది. ఇవి రెండు తిరుపతి వాసులకే కాదు. పొరుగు ప్రాంతాల నుంచి వచ్చే వారికి కూడా బండగుర్తులు. వారి సంభాషణ కూడా అలాగే ఉండేది.

**"ఏం బా.. యాడుండావు. ఇప్పుడు ఒంటి మద్దిమాను దాటినా, కపిలతీర్థం వస్తాండా ఆడే ఉండు"**

లేదు లేన్నో.. నువ్వు లీలామహల్ సర్కిల్ కాడికి రా. నేను అడికే వస్తా" "ఓన్నా ఈ పక్క టీఎంసీ దగ్గిర గురవారెడ్డి సమాధుల దగ్గరికి పోవాలంటే దారెట్టా.." సంభాషణలు ఇలా ఉండేవి. ఇలా ఉండేది."తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ నుంచి రుయా ఆస్పత్రికి పాత బస్సు తిరిగేది. బస్సు బయలుదేరడానికి ముందు నుంచి లీలామహల్ సర్కిల్ పాతమున్సిపల్ ఆఫీస్, మెటర్నిటీ ఆస్పత్రి, రామకృష్ణా డీలక్స్, స్విమ్స్, రుయా ఆస్పత్రి" బస్సు బయలుదేరతాంది రండిమా.. తొందరగా ఎక్కాలి. పో రైట్.. రైట్.. కండక్టర్ విజిల్ వేయడానికి ముందు ఇలా పట్టణంలోని మార్గంలో ఉండే పేర్లన్నీ వినిపించేవి. ఇప్పుడు ఆ పద్ధతి చాలా వరకు తగ్గింది. దీనిపై తిరుపతిలోని సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కాళహస్తి గిరిబాబు 'ఫెడరల్ ఆంధ్రప్రదేశ్' ప్రతినిధితో మాట్లాడారు. "మా ఊర్లో మద్దిమాన్లు మాయమైనాయి. తిరపతి నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లో మద్దిమాన్లకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉండేది" అని గుర్తు చేసుకున్నారు. ఆ పేరుతో ఓ కూడలిగా.. కొండగుర్తుల్లో ఒకటిగా మద్దిమాన్లు ఉండేవి. తూర్పు వైపు నుంచి నగరంలోకి ప్రవేశించే వారికి ఈ మద్దిమాన్లు స్వాగతం పలికేవి. అలాంటి మద్దిమాన్లను పదేళ్ల క్రితం రోడ్డు విస్తరణ పేరుతో కొట్టేసారు. వాటిని కొట్టేసి పదేళ్లయినా నేటికీ ఆ సెంటర్ ను మద్దిమాన్ల సెంటర్ గానే పిలుస్తున్నారు" అదే ఇక్కడ ప్రత్యేకత. ఈ ఫొటోలతో ప్రత్యేక సందర్భాల్లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన రోజుల్లో నేటితరం పిల్లలకు ఈ చెట్ల ప్రాధాన్యం, చరిత్రను వివరిస్తున్నాం" అని గిరిబాబు వివరించారు.

**నగర సొబగులు**


తిరుపతి నగరం దశాబ్దాల తరువాత గత పదేళ్ల కాలంలో కాస్త పట్టణీకరణ దిశగా అడుగులు వేసింది. సిటీ కల్చర్ ఇక్కడ కనిపిస్తుంది. దీనికి తగ్గట్లుగానే తిరుచానూరు నుంచి కపిలతీర్థం సమీపంలోని అలిపిరి పోలీస్ స్టేషన్ వరకు ఏడు కిలోమీటర్లు రూ.650.50 కోట్లతో శ్రీనివాససేతు పేరిట ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. దీనికి తోడుగా, వివాహాలు, ఇతరత్రా అవసరాలకు అవసరమైన నగలు దుస్తులు కొనుగోలుకు చెన్నైకి వెళ్లాల్సిన అవసరం లేని విధంగా నగరంలో భారీ షాపులు, మాల్స్ అందుబాటులోకి వచ్చాయి. రేణిగుంట మార్గంలో కాటన్ మిల్లు దాటగానే ప్రారంభమయ్యే ఫ్లైఓవర్ బ్రిడ్జీతో అనుసంధానం చేశారు. కరకంబాడి మార్గంలో ఎస్వీ పూర్ హోం సమీపం నుంచి లీలామహల్ సర్కిల్ వద్ద మరో ఫ్లైవోవర్ అనుసంధానించారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య లేకుండా నివారించడానికి సాధ్యమైంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బంది లేకుండా తిరుమలకు వెళ్లడానికి మార్గం సుగుమం చేశారు. అలాగే చిత్తూరు మార్గంలో ఉన్న ఎస్వీ యూనివర్సిటీ సమీపంలో కూడా మరో ఫ్లైఓవర్ బ్రిడ్జీ నిర్మాణం అందుబాటులోకి వచ్చింది. ఈ వసతుల నేపథ్యంలో నగరం కొత్త అందాలు సంతరించుకుంది. వాహనదారులకు ఇక్కట్లు కూడా తప్పాయి. కానీ,పిల్లర్ నంబర్ వచ్చే. సాధారణంగా తిరుపతిలో ఆటో ఎక్కి, ఎక్కడికి వెళ్లాల్సింది చెబితే చాలు. ఇటీవల తిరుచానూరు నుంచి ఆర్టీసీ బస్టాండ్ మధ్య ఎక్కడ దిగాలన్నా, ఆ ఏరియా చెబితే ఓకే అనే వారు. బస్టాండ్ నుంచి కపిలతీర్థం వరకు కూడా అలాగే ఉండేది. ఇటీవల కొందరు అలిపిరి బైపాస్లో ప్రయాణించాలనుకునే వారికి ఏ పిల్లర్ నంబర్ సార్ అని అడుగుతున్నారు. దీంతో స్థానికులు కూడా షాక్ అవుతున్నారు. ఇదేందబ్బా కొత్తగా అంటే, పాతపేర్లు మాకు తెలుసు సార్, పిల్లర్ నంబర్ చెబితే సులభంగా ఉంటాది. మాకు ఇబ్బంది ఉండదు అంటున్నారు. అంతేకాకుండా, నగరంలో ఇటీవల ఓ హోటల్ ప్రారంభించారు. నగరంలో హోర్డింగ్ లు కూడా ఏర్పాటు చేశారు. హోటల్ ఎక్కడ ప్రారంభిస్తున్నది రాయడంతో పాటు బండగుర్తుగా ఫ్లైఓవర్ పిల్లర్ నంబర్ కూడా ప్రస్తావించారు. దీంతో మెల్లమెల్లగా పాత గుర్తులకు వీడ్కోలు పలుకుతున్నట్లే కనిపిస్తోంది. ఇవి కాకుండా ఇంకెన్ని మార్పులు చోటుచేసుకుంటాయో వేచిచూడాలి. ఖాళీ ప్రదేశంలో. ఫ్లైఓవర్ పిల్లర్ల మధ్య ఖాళీ స్థలాన్ని వినియోగించడానికి కూడా నగర పాలక సంస్థ యంత్రాంగం సమాలోచనలు చేసింది. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చేయడంతో పాటు, కొందరికి ఈ ఖాళీ ప్రదేశం ఉపాధి కల్పించడానికి కూడా మార్గం సుగుమం చేసింది. ఖాళీ ప్రదేశంలో అర్బన్ ఫుడ్ ప్లాజాలు ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంది. దీనివల్ల చిరు వ్యాపారులకు కాస్త ఉపాధి దొరకడం తోపాటు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేయడం, ఆదాయ వనరుగా మార్చుకునే దిశగా కూడా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ వెసులుబాటు ప్రస్తుతం అలిపిరి పోలీస్ స్టేషన్ వద్ద కొద్ది దూరం మాత్రమే ఉంది.

# తిరుమలలో కేటుగాడు.. ఏకంగా సీఎం లేఖలతోనే దందా మొదలుపెట్టాడు.. కట్ చేస్తే..

అమరావతి : తిరుమల వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ల దుర్వినియోగం తీవ్ర వివాదాస్పదమైంది. బ్లాక్‌లో వీఐపీ దర్శన టికెట్లు అమ్ముకుంటున్నారని ఇప్పటికే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే.. పలువురు ప్రజాప్రతినిధుల పేరిట విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తామని.. దళారులు భక్తుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే.. ఇటీవల ఇదే విషయంలో ఏపీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పై కూడా కేసు నమోదైంది.. బ్రేక్ టికెట్ల పేరిట డబ్బులు వసూలు చేసినట్లు ఆమెపై కేసు నమోదైంది. ఈ తరుణంలోనే ఓ రాష్ట్రానికి చెందిన సీఎం పేరుతో ఏకంగా.. ఆయన లెటర్ హెడ్ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను అమ్మేందుకు ప్రయత్నించి ఓ దళారీ అడ్డంగా బుక్కయ్యాడు. పాండిచ్చేరి సీఎం లేఖ ద్వారా విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తున్న దళారికి తిరుమల పోలీసులు అతనికి దిమ్మతిరిగేలా చెక్ పెట్టారు. పుదుచ్చేరి సీఎం లేఖ ద్వారా వీఐపీ బ్రేక్ టికెట్లను విక్రయిస్తుండగా దళారీ బద్మనాభం అలియాస్ భరత్ ను తిరుమల టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మనాభం ఈ నెల 21 న నెల్లూరుకు చెందిన ఐదుగురు భక్తులకు విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తానని రూ. 23 వేలు తీసుకున్నాడు.. విఐపి దర్శనం టికెట్స్ కాకుండా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఇప్పించాడు. విఐపి దర్శనం టికెట్లు రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నెల్లూరుకు చెందిన భక్తుడు విజయ్ కుమార్.. పద్మనాభంను కోరాడు. డబ్బులు తిరిగి ఇచ్చేందుకు బద్మనాభం నిరాకరించడంతో విజయ్ కుమార్ టిటిడి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు.. ఈ మేరకు భక్తుడు తిరుమల టూ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేశాడు.. దీంతో అతని స్టేట్మెంట్ ను విజిలెన్స్ ఇన్స్పెక్టర్ శంకర్ బాబు రికార్డ్ చేశారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలాఉంటే.. బ్రేక్ దర్శనం టికెట్లు విక్రయించిన విషయంలో ఇటీవల ఏపీకి చెందిన ఎమ్మెల్సీ జకియా ఖానంపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఎమ్మెల్సీ సిఫార్సు లేఖపై 6 టికెట్లు భక్తులు పొందినట్లు ఫిర్యాదు చేశారు. ఒక్కో టికెట్‌కు 10వేల రూపాయలు భక్తుల నుంచి తీసుకున్నట్లు చెప్పడంతో.. ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకే.. పాండిచ్చేరి సీఎం లేఖ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను విక్రయించడం కలకలం రేపుతోంది.



# హెజ్‌బొల్లా రాకెట్ల వర్షం



టెల్ అవీవ్: ఇజ్రాయెల్ మధ్య ప్రాంతంపై హెజ్‌బొల్లా మంగళవారం రాకెట్లతో విరుచుకుపడింది. వాటిని ఇజ్రాయెల్ అడ్డుకుంది. ఒక రాకెట్ నిర్మానుష్య ప్రాంతంలో పడింది. ఈ దాడుల్లో ఒక రిజర్విస్టు సైనికుడు మృతి చెందాడు. దాడుల నేపథ్యంలో 10 లక్షల మంది ఇజ్రాయెలీలు సురక్షిత బంకర్లలో తలదాచుకున్నారు. విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. మరోవైపు సోమవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 13 మంది లెబనాన్ వాసులు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఇటు పశ్చిమాసియాలో పర్యటిస్తున్న అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్.. కాల్పుల విరమణకు అవకాశాలు స్వల్పమేనని పేర్కొన్నారు. హెజ్‌బొల్లా మంగళవారం ఇజ్రాయెల్‌లోని జన సమర్థ ప్రాంతాలపై రాకెట్ దాడులు చేసింది. అయితే ఎటువంటి నష్టం జరగలేదని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. బ్లింకెన్ ఇజ్రాయెల్‌కు రావడానికి కొద్ది గంటల ముందు ఈ దాడులు జరిగాయి. 5 ప్రొజెక్టైల్స్‌ను లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా ప్రయోగించిందని, వాటిలో ఒక్కటి మినహా అన్నింటినీ క్షిపణి రక్షణ వ్యవస్థ అడ్డుకుందని ఇజ్రాయెల్ తెలిపింది. ఒకటి నిర్మానుష్య ప్రాంతంలో పడిందని వెల్లడించింది. దాడుల కారణంగా బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. బీరుట్‌లోని ప్రధాన ఆసుపత్రి ప్రాంతంలో సోమవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 13 మంది మరణించారని లెబనాన్ ఆరోగ్యశాఖ ప్రకటించింది. 57 మంది గాయపడ్డారని తెలిపింది. లెబనాన్, సిరియా సరిహద్దులోని జాతీయ రహదారిపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. సిరియాలోని ప్రాంతంపై మంగళవారం ఈ దాడి జరిగినట్లు జాతీయ వార్తా సంస్థ వెల్లడించింది.

**రద్దీ ప్రాంతంపై ఇజ్రాయెల్ దాడి**

బీరుట్: లెబనాన్ రాజధాని బీరుట్‌కు దక్షిణాన ఉన్న రద్దీ ప్రాంతంపై మంగళవారం ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ ప్రాంతంలోనే శరణార్థి శిబిరం కూడా ఉంది. హెజ్‌బొల్లా స్థావరాలుగా పేర్కొంటూ రెండు భవనాలపై ఇజ్రాయెల్ బాంబులతో దాడి చేసింది. ఈ దాడుల్లో మరణాలపై వివరాలందలేదు. ఫ్రాన్స్ రాయబారి ఇంటికి దగ్గరలోనే ఈ దాడి జరిగింది.

# జూనియర్ కాలేజి గ్రౌండ్ లోనే బాణాసంచా విక్రయాలు: కమీషనర్

సామర్లకోట ,రాయల్ జర్నలిజం అక్టోబర్ 23 :పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసినట్లు మునిసిపల్ కమీషనర్ ఎ శ్రీవిద్య తెలిపారు.బుధవారం ఉదయం మునిసిపల్ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహాల సముదాయం మధ్యలో కాకుండా నిర్ణీత ప్రదేశంలో గత సంవత్సరం ఏర్పాటు చేసిన విధంగానే ప్రస్తుత సంవత్సరం కూడా జూనియర్ కళాశాల ఆవరణలో బాణాసంచా విక్రయాలకు స్థలం ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. బాణాసంచా విక్రయదారులు అందరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆమె వెల్లడించారు. దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఒక్క దీపావళి పండుగ రోజున మాత్రమే పెద్దలు, పిన్నలనే తేడా లేకుండా కలసి జరుపుకునే ఏకైక పండుగ దీపావళి ఒక్కటేనని ఆమె చెప్పారు. బాణాసంచా కాల్చే సమయంలో చేనేత వస్త్రాలను ధరించాలని, పాలియోస్టర్, సిల్క్ దుస్తులను ధరించరాదని, దుస్తులు వదులుగా ఉండే విధంగా చూసుకోవాలని, కాళ్ళకి చెప్పులు ధరించి టపాసులు కాల్చాలన్నారు.

# అందరికీ నాణ్యమైన విద్యతోనే దేశాభివృద్ధి




కాకినాడ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : అందరికీ నాణ్యమైన విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.మంగళవారం సాయంత్రం కాకినాడ యుటిఎఫ్ హెూం లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో "విద్యారంగం – సవాళ్ళు" అనే అంశంపై జరిగిన సదస్సులో బాలసుబ్రహ్మణ్యం ముఖ్యవక్తగా ప్రసంగించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో ఉత్పత్తి లో భాగస్వాములయ్యే వారికి తప్పనిసరిగా విద్యను దించారని, కానీ భారత దేశంలో చదువు కొందరికే పరిమితం చేసారన్నారు. స్వాతంత్ర్యానికి ముందు తరువాత కూడా అందరికీ చదువు అనే నినాదం వచ్చిందన్నారు. కేరళ, హిమాచల్, తాజాగా ఢిల్లీ లో ప్రభుత్వ విద్యారంగం బలంగా ఉందన్నారు. అమెరికా వంటి దేశాల్లో కూడా కామన్ స్కూల్, నైబర్ హుడ్ స్కూల్ అనే విధానం అమలులో ఉందన్నారు. మన దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో బడ్డల చదువు కొరకు తల్లిదండ్రులు చాలా ప్రయాస పడుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులకు భారం కాకుండా, నాణ్యమైన విద్య అందరికీ అందాలనే డిమాండ్ పౌరసమాజం నుండి రావాలని, తద్వారా పాలకుల విధానాలు మార్చాలన్నారు. ఈ సదస్సు కి పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు అధ్యక్ష వహించగా, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ తదితరులు పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీరామారావు ఆహ్వానం పలుకగా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక కన్వీనర్ సిహెచ్. వి. రమణ వందన సమర్పణ చేశారు. ప్రతి నెలా యుటిఎఫ్ లో జరిగే సదస్సు కి అందరూ ఆహ్వానితులే అన్నారు.

# వేములపల్లిలో బిజెపి సభ్యత్వ నమోదు



మండపేట,రాయల్ జర్నలిజం అక్టోబర్ 23 : మండపేట మండలం ద్వార పూడి శివారు వేములపల్లి లో బుదవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన కాలనీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. మండపేట నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి వివి సాయిరాం, కో- కన్వీనర్ కంకటాల మురళీకృష్ణ లు మాట్లాడుతూ దేశ ప్రగతి బిజెపి కే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపి లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు బండారు సూరిబాబు, వాడ్రాసి గౌతమి, గొర్రెల దేవి, తుమ్మలపల్లి ఈశ్వరి, యు ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీగా మారిన.. షేక్ హసీనా 'రాజీనామా లేఖ'!

(మొదటి పేజీ తరువాయి)

వైదొలగాలని డిమాండు చేస్తూ అధ్యక్ష భవనం 'బంగాభబన్'ను ఆందోళనకారులు చుట్టుముట్టారు. ఇందుకు షేక్ హసీనా 'రాజీనామా లేఖ' కారణమయ్యింది. ఆ లేఖ గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు తాజా దుమారానికి తెరలేపాయి. ఇంతకీ ఏం జరిగిందంటే..!బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షహాబుద్దీన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఆ రోజు షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసినట్లు విన్నాను. అయినప్పటికీ దానిని ధ్రువీకరించేందుకు రాజీనామా లేఖ సహా నా దగ్గర ఎటువంటి ఆధారాలు లేవు. ఎంత ప్రయత్నించినా ఆ లేఖ లభ్యం కాలేదు. బహుశా లేఖ ఇచ్చేందుకు ఆమె (షేక్ హసీనా)కు సమయం ఉండకపోవచ్చు" అని పేర్కొన్నారు. ఇదే విషయంపై సైన్యాధిపతిని వాకబు చేయగా అక్కడ నుంచీ ఇదేవిధమైన సమాధానం వచ్చిందన్నారు.హసీనా రాజీనామా లేఖ గురించి అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై తాత్కాలిక ప్రభుత్వం అసహనం వ్యక్తం చేసింది. అధ్యక్షుడు విరుద్ధ ప్రకటనలు చేశారని ప్రస్తుత ప్రభుత్వ న్యాయ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ పేర్కొన్నారు. "తన వద్ద హసీనా రాజీనామా లేఖ లేదని అంటున్నారు. ఆగస్టు 5న త్రివిధదళాధిపతుల సమక్షంలో జాతినుద్దేశించిన ప్రసంగంలో హసీనా రాజీనామా చేశారని.. తాను ఆమోదించానని అధ్యక్షుడు చెప్పారు. ఇప్పుడు మాత్రం తనవద్ద ఆ లేఖ లేదని చెబుతున్నారు" అని చెప్పారు.ఇదిలాఉంటే, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలతో బంగ్లాదేశ్ ఇటీవల అట్టుడుకిపోయింది. అవి హింసాత్మకంగా మారడం, దాదాపు 300 మంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో షేక్ హసీనా అధికార నివాసాన్ని ఆందోళనకారులు ముట్టడించారు. దీంతో ఆగస్టు 5న దేశాన్ని వీడిన హసీనా.. భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందారు. అనంతరం బంగ్లాలో కొత్త ప్రభుత్వం ఏర్పడి.. పరిస్థితులు కుదుటపడుతోన్న సమయంలోనే హసీనా రాజీనామా గురించి అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు మరోసారి ఆందోళనలకు కారణమయ్యాయి.

# పోలీసులకు సహకరించాలి.. గౌరవించాలి..

## అనపర్తి ఎస్సై శ్రీను నాయక్



మండపేట,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : పోలీసులకు సహకరించాలి, గౌరవించాలి అని అనపర్తి ఎస్సై శ్రీను నాయక్విద్యా ర్థులకు తెలియజేశారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ కు అనపర్తిసత్య భామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీను నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి చేసిన సేవలను కొనియాడలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులతో పోలీసు శాఖ విధులు, పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ, విఐపి బందోబస్తు విధులు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తించాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం అందిస్తోన్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : పేదవారికి ఖరీదైన వైద్యసేవలు అందుబాటులో ఉండాలనే సదాలో చనతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అధికారం లోకి వచ్చిన 125 రోజుల్లోనే ప్రజారోగ్య పరిరక్షణకు వివిధ రూపాల్లో విలువైన సేవలు అందిం చడం జరిగిందన్నారు. పేదవారి ఆరోగ్య సంరక్షణ కు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా,,, ఏలూరు నియోజకవర్గంలో ఆయా కార్యక్రమాలు అమలు ఒక యజ్ఞంలా కొనసాగుతోంది. ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో నియోజకవర్గంలో పేదవారికి కలుగు తున్న భరోసాతో ప్రతిఒక్కరిలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇందులో భాగంగా ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 12,13,15 డివిజన్లకు చెందిన గాదంశెట్టి శ్రీలక్ష్మికి 75వేల రూపాయలు, కంచరపు దేవేంద్రరావుకు లక్షా 28వేల 285 రూపాయలు, ముక్కామల రాణికి లక్షా 62వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు పేదప్రజల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన చర్యలను వివరించారు. కూటమి ప్రభుత్వాధినేతల ఆశయ సాధనకు కృషిచేయాలనే ఆశయంతో ముందుకెళ్తున్నామన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా వివిధ ఆసుపత్రులకు 13లక్షల రూపా యలను ఎల్‌వోసిల రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. అలాగే 3లక్షల రూపాయలకు పైగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చెక్కుల రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఆపదలో ఉన్నవారికి అవసరమైన సహాయంతో పాటూ, సూచనలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగు దేశం పార్టీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోం దన్నారు. పేదప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తోన్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, నాయకులు వంగలపూడి ప్రసాద్ పాల్గొన్నారు.


# గర్ల్స్ హై స్కూల్‌లో మాక్ పోలింగ్...

## ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన




అనపర్తి ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఏర్పడుతుందని, విద్యార్థి దశ నుంచే వారిలో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని ప్రధానోపాధ్యాయురాలు కర్రి కళ్యాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశ్ ఆప్నాయెన్ సహయోగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు యాక్టిజెన్ క్లబ్ ద్వారా మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థి అభ్యర్థులు వారి గుర్తుని అందరికీ తెలియజేస్తూ నేను ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తాను నాకు ఓటేయండి అని ఎన్నికల మాదిరిగా ప్రచారాలు నిర్వహించారు.విద్యార్థులు మాక్ పోలింగ్లో ఉల్లాసంగా పాల్గొని అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. మాక్ పోలింగ్ లోఅధ్యక్షురాలిగా మంగపర్తి కీర్తన , ఉపాధ్యక్షురాలిగా చిట్టూరి సిరివల్లి లను ఎన్నుకొన్నారు. ప్రధాన ఉపాధ్యాయురాలు అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికైనా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఆరవ తరగతి విద్యార్థులచే నాయకత్వ లక్షణాల్ని, సహకార భావాన్ని, సేవాభావాన్ని పెంపొందించే కార్యక్రమాలు ప్రతీ నెలా జరుగుతాయని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఈ చక్కని కార్యక్రమం చేసిన పాఠశాల సిబ్బందిని ఎస్ ఎం సి చైర్ పర్సన్ తాడి కవిత, వైస్ చైర్ పర్సన్ నల్లమిల్లి విజయలక్ష్మి మరియు కమిటీ సభ్యులు అభినందించారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు ఏడిదలో ఉద్రిక్తత



మండపేట,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : మండపేట మండలం ఏడిదలో బుధవారం ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. గ్రామంలోని హై స్కూల్ సమీపంలో ఉన్న పెద్ద చెరువు చుట్టూ ఆక్రమణ చేసి ఇళ్లు నిర్మించుకున్న వారికి పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ఇటీవల నోటీసులు జారీ చేశారు. దీంతో ఓ యువకుడు వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆందోళన చేపట్టాడు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త నామాల పురుషోత్తం ఈ చెరువు అభివృద్ధికి తన సొంత నిధులు రు 2.50 కోట్లు ప్రకటించారు. దీంతో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో చెరువు చుట్టూ ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని పంచాయతీ అధికారులు మూడు రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. అక్కడ ఉన్న మొత్తం 46 మంది ఇంటి ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి వారికి ఉన్న హక్కును ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు. దీంతో ఎప్పటి నుంచో అక్కడ ఉంటున్న ఆక్రమణదారులు ఒక్కసారిగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన రామిశెట్టి శ్రీనివాస్ ట్యాంకు పైకెక్కి ఆత్మహత్య చేసుకుంటారని హెచ్చరించాడు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. గ్రామస్తులు అక్కడ చేరుకుని అతనిని కిందకు దిగాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్ ఐ సురేష్ అక్కడ చేరుకుని ఆ యువకుడితో చర్చలు జరిపారు. హామీ ఇస్తామని చెప్పడంతో యువకుడు కిందకు వచ్చాడు. దీంతో ఉద్రిక్త పరిస్థితికి తెరపడింది. కాగా తాము ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్నామని రహదారులకు ఎటువంటి అడ్డు లేకుండా ఉన్న తమ ఇళ్లను తొలగించడం దారుణమని స్థానిక మహిళలు వాపోయారు. మండపేట నుంచి ఏడిద, ఏడిద నుండి దుళ్ల వరకు అర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల జోలికి వెళ్ళని అధికారులు పేద వర్గాలైన తమ ఇళ్ళ ను తొలగించడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. కాగా గ్రామ అభివృద్ధి, సుందరీకరణకు దాతలు ముందుకు వచ్చి కోట్ల రూపాయలు ఇస్తున్నారని చెరువును అభివృద్ధి చేసుకుంటే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. మరోవైపు ఇక్కడి నుంచి ఖాళీ చేయించిన వారికి ప్రభుత్వం స్థలం కేటాయించి వారికి ఇంటి నిర్మాణం కూడా చేపడతామని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు ఈ వివాదం రాజుకుంది. ఇరు వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు అంటున్నారు.

# వైసిపి కౌన్సిలర్ సరస్వతి టీడీపీలో చేరిక



మండపేట,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : మండపేట మున్సిపల్ వైసిపి కౌన్సిలర్ లు ఒకక్కరూ ఆ పార్టీ కి రాజీనామా చేసి టిడిపి లో చేరుతున్నారు.తాజా గా 22 వ వార్డు కౌన్సిలర్ బొక్కా సరస్వతి టిడిపి లో చేరారు.మండపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ఘన విజయం అనంతరం వైసీపీ లో అసంతృప్తిగా ఉన్న కౌన్సిలర్లు ఒక్కొక్కరిగా టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. అదే కోవలో మండపేట పట్టణ 22వ వార్డుకి చెందిన బొక్కా సరస్వతి బుధవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈమె తో పాటు సంసాని నాగేశ్వరరావు, సంసాని చక్రవర్తి, సంసాని చక్రధరరావు లు టీడీపీ లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా కౌన్సిలర్ సరస్వతి ఎమ్మెల్యే వేగుళ్ళ ను, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ లను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యక్తిగతంగా, విధానాలపరంగా అనేక సంధర్భాలలో అసంతృప్తి ఉన్నప్పటికీ ఒక నిబద్దత కలిగిన నాయకురాలిగా వైసీపీ పార్టీలో పనిచేశానన్నారు. ప్రజాతీర్పు తర్వాత అనేక విషయాలు సమీక్షించుకుని అంతర్మధనం చెంది వైసీపీ ని వీడాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మల్లిపూడి గణేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, యలమంచిలి శ్రీను, కుక్కల రామారావు, 15వ వార్డు కౌన్సిలర్ గ్రంధి వీరవెంకట శ్రీనివాస్, చెరుకూరి బాపిరాజు, 12వ వార్డు కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మి అప్పన్న, జన సేన నాయకులు మామిడాల మనోజ్,మందపల్లి దొరబాబు,జొన్నపల్లి సూర్యారావు, పాల్గొన్నారు.

# ప్రతీ ఆటో డ్రైవర్ రహదారి నిబంధనలు పాటించాలి



మండపేట,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : ప్రతి ఆటో డ్రైవర్ రహదారి నిబంధనలను విధిగా పాటించాలనీ మండపేట రూరల్ సీఐ దొరరాజు పేర్కొన్నారు.ప్రతి ఆటో డ్రైవర్ విధిగా లైసెన్స్ ను తప్పనిసరిగా కలిగి ఉండాలని ప్రతి డ్రైవర్ ఏకరూప దుస్తులను ధరించాలని అన్నారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పలు ఆటో యూనియన్లకు చెందిన డ్రైవర్లతో బుధవారం రూరల్ సీఐ దొరరాజు, మండపేట టౌన్ ఎస్ఐ హరికోటిశాస్త్రి లు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దొరరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ తప్పనిసరిగా ఏకరూపు దుస్తులు ధరించాలన్నారు. లైసెన్సును, ఆటో కి సంబంధించిన రికార్డును కలిగి ఉండాలన్నారు. ప్రయాణికులను ఎక్కించుకునే సమయంలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. మద్యం సేవించి ఆటోలని నడపరాదన్నారు. రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ఆటోలను నిలుపుదల చేసే ప్రదేశాలలో పడే ఇబ్బందులను గురించి సీఐ, ఎస్ఐ లకు తెలియజేశారు. వెంటనే స్పందించిన సిఐ ఆ ప్రదేశాలను పరిశీలించి ప్రయాణికులను ఎక్కించుకునే సమయంలో ఒక ఆటో మాత్రమే ఉండేలా చూసుకోవాలని సూచించారు.రామచంద్రపురం డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు పెనుముచ్చి బాబు సుకుమార్, పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆటో ఐక్య కార్యాచరణ ఆటో నాయకులు ముమ్మిడివరపు ఆదినారాయణ, సవరపు చంద్రం,మాండ్రు శ్రీను , ట్రావెల్స్ బంగ్లా దగ్గర ఉన్న ఆటో నాయకులు బోచ్చా ప్రసాద్, మోరంపూడి విజయ్, ఖండవల్లి సురేంద్ర, కల్వపు సెంటర్లో ఉన్న ఆటో నాయకులు సన్మాల ధనరాజు, యమ్.హరి తో పాటు సుమారు 200 ఆటో కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జనవాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక



సీతానగరం,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 23 : మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ లో రెండవ రోజు జనవాణి కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ . జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని సదుద్దేశంతో జనవాణి అనే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సంగతి విదితమే. అందులో భాగంగా బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం వద్ద రాజానగరం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ నాయకులు, అధికారులతో కలిసి ఈ జనవాణి కార్యక్రమంలో పాలొన్నారు.ఈ జనవాణి వేదిక ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రజలు సమస్యలని అర్జీ రూపంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి అందజేయడం జరిగింది.కొన్ని సమస్యలకు సంబంధిత అధికారులతో అక్కడే మాట్లాడి సాధ్యమైనంతమేర అక్కడే సమస్యను పరిష్కరిస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# వైకాపాకు వాసిరెడ్డి పద్మ రాజీనామా.. జగన్‌పై తీవ్ర విమర్శలు



గుంటూరు: వైకాపాకు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ మహిళా నేత, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో వైకాపాను ఆమె వీడారు. రాజీనామా లేఖను వైకాపా కార్యాలయానికి వాసిరెడ్డి పద్మ పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా అధ్యక్షుడు జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

**'గుడ్ బుక్' పేరుతో మరోసారి జగన్ మోసం**

"వైకాపా పాలనలో మాజీ సీఎం జగన్ ప్రజలను అన్నివిధాలుగా మోసం చేశారు. ప్రభుత్వ మద్యం పేరిట పేద ప్రజలను దోచుకున్నారు. ఐదేళ్ల పాలనలో ఎప్పుడూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదు. వైకాపాలో మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఎన్నో అవమానాలు ఎదురైనా క్రమశిక్షణ కలిగిన నేతగా పార్టీ కోసం పనిచేశాను. మహిళలపై జరుగుతున్న దాడులను వైకాపా రాజకీయంగా వాడుకోవడం బాధాకరం. గత ప్రభుత్వం హయాంలోనూ అనేక దాడులు జరిగాయి. సీఎం హోదాలో జగన్ ఎప్పుడూ బాధితులను పరామర్శించలేదు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులను ఆయన దృష్టికి తీసుకెళ్లినా కనీస చర్యలు తీసుకోలేదు. పార్టీని నడిపించడంలో, పాలనలో జగన్‌కు బాధ్యత లేదు. నియంతృత్వ ధోరణిని ప్రజలు మెచ్చుకోరని ఎన్నికల తీర్పు స్పష్టం చేసింది. జగన్ 'గుడ్ బుక్' పేరుతో మరోసారి మోసానికి సిద్ధమయ్యారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది 'గుడ్ బుక్' కాదు 'గుండె బుక్" అని వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.

# హసన్ నస్రల్లా వారసుడిని అంతం చేశాం: ధ్రువీకరించిన ఐడీఎఫ్



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ చేతిలో హెజ్‌బొల్లాకు మరో భారీ దెబ్బ తగిలింది. ఆ గ్రూప్ అధినేత హసన్ నస్రల్లా హత్య తర్వాత అతని బంధువు హషీమ్ సఫీద్దీన్‌ను వారసుడిగా భావించారు. ఈక్రమంలో ఇజ్రాయెల్ దాడుల్లో సఫీద్దీన్ మృతిచెంది ఉండొచ్చని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. తాజాగా ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ దళాలు ధ్రువీకరించాయి. ఈమేరకు ఐడీఎఫ్ ఓ ప్రకటనను జారీ చేసింది. 'సుమారు మూడు వారాల క్రితం జరిగిన దాడిలో హెజ్‌బొల్లా కార్యనిర్వాహక మండలి అధిపతి, జిహాద్ కౌన్సిల్లో సభ్యుడు హషీమ్ సఫద్దీన్ మృతి చెందాడు. అతనితో పాటు హెజ్‌బొల్లా ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ అధిపతి అలీహుస్సేన్ హాజిమా, ఇతర హెజ్‌బొల్లా కమాండర్లు మృతిచెందినట్లు ధ్రువీకరించాం' అని ఐడీఎఫ్ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు దాడి సమయంలో హెజ్‌బొల్లాకు చెందిన 25 మందికి పైగా మిలిటెంట్లు దాడి జరిగిన ప్రాంతంలో ఉన్నట్లు ఏరియల్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది. లెబనాన్‌లోని దాహియాలో ఓ బంకర్‌లో సీనియర్ హెజ్‌బొల్లా నేతలతో హషీమ్ సమావేశం నిర్వహించారన్న పక్కా సమాచారంతో ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో లెబనీస్ గూఢాచార విభాగం అధిపతి హుస్సేన్‌అలీ హాజిమాతో పాటు సఫీద్దీన్ మృతి చెందినట్లు అప్పట్లో అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. తాజాగా ఇదే విషయాన్ని ఐడీఎఫ్ ధ్రువీకరించింది. అయితే ఈవిషయంపై హెజ్‌బొల్లా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. సఫీద్దీన్ హెజ్‌బొల్లా కార్యనిర్వాక మండలి అధిపతిగా, జిహాద్ కౌన్సిల్‌లో సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. 2017లో హషీమ్‌ను అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది. నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా పగ్గాలను ఆయనకే అందించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈక్రమంలోనే ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఆయన మృతి చెందడం గమనార్హం.

# దసరా పండుగ వేళ దుమ్మురేపిన తెలంగాణ ఆర్టీసీ.. ఎంత ఆదాయం వచ్చిందంటే..



హైదరాబాద్ : బతుకమ్మ, దసరా పండుగల వేళ తెలంగాణ ఆర్టీసీకి కాసుల పంట పండింది. తెలంగాణలో దసరా పెద్ద పండుగ అనే సంగతి తెలిసిందే. రాష్ట్రంలో బతుకమ్మతో పాటు దసరా వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఇందుకోసం హైదరాబాద్, తదిరత ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనాలు సొంతూళ్లకు తరలివెళ్తారనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ ఆర్టీసీ ప్రతి ఏడాది మాదిరిగానే.. ఈ ఏడాది కూడా దసరాకు స్పెషల్ బస్సులు నడిపింది. జనాలు కూడా పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడంతో.. సంస్థకు భారీ ఆదాయం సమకూరింది. రూ. 300 కోట్లకు పైగా ఆర్టీసీకి ఆదాయం వచ్చింది. ఈ ఏడాది బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సులు నడిపింది. రెగ్యులర్‌గా తిరిగే సర్వీసులు కాకుండా 10,513 ప్రత్యేక బస్సులను తిప్పింది. అయితే రెగ్యులర్ బస్సుల్లో సాధారణ ఛార్జీలే వసూలు చేసినప్పటికీ.. పండగల సందర్భంగా నడుపుతున్న ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేశారు. రెగ్యులర్ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ప్రయాణం చేశారు. అయితే ప్రత్యేక బస్సుల్లో ఆర్టీసీ అదనపు ఛార్జీలు వసూలు చేసినప్పటికీ.. జనాలు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించేందుకు మొగ్గు చూపినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఆర్టీసీ రూ. 307.16 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరాలు వెల్లడించారు.

**రద్దీకి అనుగుణంగా బస్సులు అందుబాటులో ఉంచుతాం.. సజ్జనార్**

తెలంగాణలోని కొన్ని రూట్లలో ఆర్టీసీ బస్సుల్లో అధిక రద్దీ ఉండం, కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తుండటంపై ఆర్‌సీ ఎండీ సజ్జనార్ స్పందించారు. "టీజీఎస్‌ఆర్టీసీకి చెందిన ఒక బస్సులో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తోన్న దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా యాజమాన్యం దృష్టికి వచ్చాయి. రాష్ట్రంలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటోంది. రద్దీకి అనుగుణంగా బస్సులను ఎప్పటికప్పుడు ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారు. అయినా కొన్ని రూట్లలో విద్యార్థుల రద్దీ వీపరీతంగా ఉంటున్న విషయం సంస్థ దృష్టికి వచ్చింది. రద్దీ ఎక్కువగా ఉండే ఆయా రూట్లలో బస్సుల సంఖ్యను పెంచాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించింది. ఆ దిశగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతోంది. విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం కట్టుబడి ఉంది. ప్రతి రోజు లక్షలాది మంది విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లోనే తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులకు రవాణా పరంగా ఇబ్బందుల్లేకుండా తగినన్ని బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కావున, తమ వ్యక్తిగత భద్రతను దృష్టిలో పెట్టుకుని ఫుట్ బోర్డు ప్రయాణం చేయకుండా సహకరించాలని విద్యార్థులను యాజమాన్యం కోరుతోంది" అని సజ్జనార్ పేర్కొన్నారు.

# మిర్చి రైతుకు ఎగుమతులే అండ



గుంటూరు : విదేశీ ఎగుమతుల కారణంగా మిర్చి ధరలు నిలకడగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దేశీయంగా గిరాకీ తక్కువగా ఉన్నా..చైనా, బంగ్లాదేశ్, వియత్నాం, శ్రీలంక, సింగపూర్, మలేసియా తదితర దేశాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గుంటూరు మిర్చియార్డులో రోజుకు 50 వేలకుపైగానే బస్తాల క్రయవిక్రయాలు నమోదవుతున్నాయి. మరోవైపు పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని పంట దేశీయ అవసరాలకు సరిపోతుందని అంచనా. ఈ దిగుబడుల ప్రభావం మన మార్కెట్‌పై లేదని సంబంధితవర్గాలు విశ్లేషిస్తున్నాయి. దేశీయంగా ఉన్న నిల్వలు, ఎగుమతుల తీరు, నవంబరు నెలాఖరులో వచ్చే కొత్త సరకు పరిమాణం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్న వ్యాపారులు కొనుగోళ్లను పెంచారు. ఫలితంగా ధరలు తగ్గకుండా నిలకడగా కొనసాగుతున్నాయి. ధరలు మరింతగా పెరిగేందుకు అవకాశం ఉన్నా.. నాణ్యమైన డీలక్స్ రకాల లభ్యత తక్కువగా ఉండడం అడ్డంకిగా మారింది. గతేడాది నిల్వలను ఇప్పుడు విక్రయిస్తుండడం వల్ల నాణ్యత కొంత తగ్గిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. కొత్త పంట ఆలస్యం కావడం, ఎగుమతులు ఇదేవిధంగా ఉంటే దీపావళి తరువాత నాణ్యమైన సరకుకు ధర పెరిగే అవకాశం ఉందని మార్కెట్‌వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**నిల్వలు 60 లక్షల బస్తాలకుపైగానే...** : గుంటూరు పరిసర శీతల గోదాముల్లో 40 లక్షల బస్తాల వరకు మిర్చి నిల్వలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే 60 లక్షల బస్తాలకుపైగానే నిల్వలున్నాయి. గతంలో ఎన్నడూలేనివిధంగా అక్టోబరు చివరివారం నాటికి పెద్దఎత్తున నిల్వలు ఉండడం ధరలపై ప్రభావం చూపుతోంది. మధ్యప్రదేశ్‌లో ఈసారి రైతులు ఎక్కువగా పచ్చిమిర్చి విక్రయిస్తుండడంతో మార్కెట్‌కు ఎండుమిర్చి రాక ఆలస్యమైంది. ఇప్పుడిప్పుడే అక్కడ రోజుకు 5 వేల నుంచి 7 వేల బస్తాలు వస్తున్నా యి. అక్కడ ఎండుమిర్చి 10 లక్షల నుంచి 12 లక్షల బస్తాలకే పరిమితమవుతుందని అంచనా. ఇది అక్కడి అవసరాలకు సరిపోతుందని అంచనా. మన రాష్ట్రంలో ఈసారి సాగు విస్తీర్ణం తగ్గడం, కొత్త పంటపై ఇంకా అంచనాలు రాలేదు. గుంటూరు మిర్చియార్డుకు తొలుత సరకు వచ్చేది కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచే. నవంబరు నెలాఖరు నుంచి కొత్త సరకు వస్తుందని అంచనా.

# దూసుకొస్తున్న 'దానా'.. బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం



విశాఖపట్నం: బంగాళాఖాతంలో తీవ్ర తుపాను 'దానా' ముప్పు పొంచి ఉండటంతో ఏపీ, ఒడిశా, పశ్చిమబెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలను భారత వాతావరణశాఖ అప్రమత్తం చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మంగళవారం ఉదయానికి వాయుగుండంగా, సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా బలపడింది. బుధవారం ఉదయానికి తుపానుగా, గురువారం తెల్లవారుజామున తీవ్ర తుపానుగా రూపాంతరం చెందొచ్చని ఐఎండీ పేర్కొంది. గురువారం అర్ధరాత్రినుంచి శుక్రవారం ఉదయంలోగా పూరీ (ఒడిశా), సాగర్ ద్వీపం (పశ్చిమబెంగాల్) మధ్యలో తీరం దాటొచ్చని భావిస్తోంది.

**ఉత్తరాంధ్రకు వర్ష సూచన**

'తుపాను ప్రభావం రాష్ట్రంపై ఉండకపోవచ్చు. ప్రస్తుత అంచనా ప్రకారం ఒడిశా, పశ్చిమబెంగాల్, స్థానిక పరిస్థితుల వల్ల గమనం మార్చుకుంటే బంగ్లాదేశ్ వైపు వెళ్లొచ్చు. విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. దీనిపై బుధవారంనాటికి స్పష్టత వస్తుంది' అని ఐఎండీ మాజీ డీజీ డా.కేజే రమేష్ తెలిపారు. బంగాళాఖాతంలో వాయుగుండం నుంచి తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులో ఈశాన్య రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో రాయలసీమలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో నాలుగు రోజులు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.

**పలు రైళ్ల రద్దు**


'దానా' తుపాను హెచ్చరికల నేపథ్యంలో 23, 24, 25వ తేదీల్లో తూర్పు కోస్తా రైల్వే పరిధిలో పలు రైళ్లను రద్దు చేశారు. వాటిలో దూర ప్రాంత సర్వీసులు సహా దగ్గర సర్వీసులూ ఉన్నాయి. గురువారం అత్యధికంగా 37 సర్వీసులు రద్దయ్యాయి. రద్దయిన రైళ్లలో ఎక్కువగా హావ్‌డా, భువనేశ్వర్, ఖరగ్‌పూర్, పూరీ తదితర ప్రాంతాలనుంచి రాకపోకలు సాగించేవి ఉన్నాయి. విశాఖ–భువనేశ్వర్ మధ్య రాకపోకలు సాగించే వందేభారత్ రైలును 24న రద్దు చేశారు.

# ఏపీ వాసుల మెట్రో కల నెరవరబోతోందా?.. ఇదిగో లేటెస్ట్ అప్‌డేట్



అమరావతి : ఏపీ వాసుల మెట్రో కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. దానికి అనుగుణంగానే ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రులు.. మెట్రో ప్రాజెక్ట్‌లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. తాజాగా.. కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు ఏపీ మున్సిపల్ మంత్రి నారాయణ. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టుల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ రెండు మెట్రో ప్రాజెక్టులపై ఇరువురు మధ్య కీలక చర్చ జరగ్గా.. ఏపీ మెట్రో ప్రాజెక్టులను త్వరగా ముందుకు తీసుకెళ్లాలని కేంద్రమంత్రి ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు మంత్రి నారాయణ. విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్ట్‌లకు సంబంధించి.. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రతిపాదనలు కేంద్రానికి పంపామని.. వీటిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. విజయవాడ మెట్రోను రాజధాని అమరావతికి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు మంత్రి నారాయణ. అలాగే.. అమృత్–2 పథకం గత ఐదేళ్లుగా ఏపీలో అమలుకు నోచుకోలేదని.. ఆ పథకాన్ని మళ్లీ అమలు చేసేందుకు ఉన్న అవకాశాలు, తీసుకోవాల్సిన చర్యలపైనా ఖట్టర్‌తో చర్చించారు. ఆయా ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఖట్టర్.. విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులు గురించి ప్రధాని మోదీతో చర్చించి.. నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు మంత్రి నారాయణ. ఇక.. గత రెండు రోజులుగా ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న ఏపీ మంత్రుల బృందం.. వివిధ శాఖల కేంద్రమంత్రులతోపాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో భేటీ అవుతున్నారు. ఏపీకి రావాల్సిన నిధులపై వారితో చర్చించారు. ప్రధానంగా.. ఢిల్లీ టూర్‌లో అమరావతి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే.. అమరావతి నిర్మాణానికి రుణంతోపాటు ఏపీ మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు, మెట్రో ప్రాజెక్టులపై చర్చించారు ఏపీ మంత్రులు.

# కర్తార్‌పుర్ కారిడార్.. భారత్, పాక్ కీలక నిర్ణయం




దిల్లీ: కర్తార్‌పుర్ కారిడార్ కు సంబంధించి భారత్, పాక్‌లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈ నడవాపై ఉన్న ఒప్పందాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు అంగీకరించినట్లు ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. అంతేకాకుండా ఈ నడవాను ఉపయోగించుకునే భక్తులపై ఎలాంటి రుసుము విధించవద్దని పాక్‌ను కోరినట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ నడవాను ఉపయోగించుకుంటున్న భక్తులపై పాక్ ప్రతి ఒక్కరి నుంచి 20 డాలర్లను సర్వీస్ రుసుం కింద వసూలు చేస్తోంది. దీంతో భక్తులకు ఇది భారంగా మారుతోంది. ఇక ఈ కారిడార్ పొడిగింపు నిర్ణయం వల్ల భక్తులు నిరంతరాయంగా ఉపయోగించుకునేందుకు వీలు కలుగుతుందని విదేశాంగశాఖ పేర్కొంది. భారతీయులు ఎలాంటి వీసా అవసరం లేకుండానే ఈ నడవా ద్వారా పాక్‌లోని పవిత్ర గురుద్వారా దర్బార్ సాహిబ్‌ను దర్శనం చేసుకోవచ్చు. భారత్‌లోని దేరా బాబా నానక్ నుంచి పాక్‌లోని నరోవాల్ జిల్లాలో ఉన్న గురుద్వారా దర్బార్ సాహిబ్‌ను కలుపుతూ ఈ కారిడార్‌ను నిర్మించారు. సిక్కుల గురువు గురునానక్ తన చివరి రోజుల్లో ఇక్కడ నివసించారు. దీంతో సిక్కులు ఈ ప్రాంతాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. గురునానక్ 550వ జయంతి సందర్భంగా 2019 నవంబర్ 9న ఈ కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. 2019 అక్టోబర్ 24న ఐదేళ్ల పాటు భారత్, పాక్‌లు ఈ నడవాపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఐదేళ్ల ఒప్పందం ముగిసిపోవడంతో మళ్లీ కాలపరిమితిని పెంచుతూ ఇరుదేశాలు ఒప్పందానికి వచ్చాయి. పార్లమెంట్ నివేదిక ప్రకారం.. 2022 వరకు 1,10,670 మంది భారత్‌తోపాటు, విదేశాల్లో ఉంటున్న భక్తులు ఈ కారిడార్‌ను ఉపయోగించుకున్నారు.

# కాపర్ కేటుగాళ్ల..గుట్టు రట్టు



కోదాడ : సుమారు రూ 3,60,000 విలువ గల కాపర్ వైర్ ను దొంగతనం చేసిన ఐదుగురు నిందితులను మునగాల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అనంతరం కోదాడ డిఎస్పి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరు ల సమావేశం లో డిఎస్పీ శ్రీధర్ రెడ్డి నిందితుల వివరాలు వెల్లడించారు. మునగాల మండలం గ్రామ శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాలువపై గల ఆర్–9 లిఫ్ట్ కలకోవా రైతు రక్షణ కమిటీ ఎత్తిపోతల పథకం లిఫ్టుకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ లో కాపర్ వైరు దొంగతనం చేసినట్లు లిఫ్ట్ అధికారులు, ఛైర్మన్ జనవరి నెలలో మునగాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఈ కేసు విచారణ కొనసాగుతుండగా.. మంగళవారం ఉదయం మునగాల ఎస్ఐ తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారి మొద్దుల చెరువు స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా.. రెండు ద్విచక్ర వాహనాలపై వస్తున్న ఐదుగురు వ్యక్తులను అనుమానించి అదుపులోకి తీసుకున్నట్టుగా విచారించారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలానికి చెందిన ముప్పారం గ్రామానికి చెందిన కొంచెం కోటేష్, రూపాని గోపి, రూపాని నాగయ్య, వరికోప్పుల శ్రీను, కొంచెం విజయ్ ,వ్యక్తులుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ అయిదుగురు నల్లగొండ ,సూర్యపేట జిల్లాలలోని కాలవలపై వేసిన ట్రాన్స్ఫార్మర్లను లక్ష్యంగా చేసుకొని రెక్కి నిర్వహించి.. కాపర్ వైరును దొంగతనం చేస్తున్నట్లుగా విచారణలో గుర్తించినట్లుగా తెలిపారు. వీరిపై మునగాల, నడిగూడెం ,పెనపహాడ్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. నిందితులపై గతంలో ఇదే రకమైన కేసులు మిర్యాలగూడెం, వేములపల్లి ,నేలకొండపల్లి, త్రిపురవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సైతం ఐదు కేసులలో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి మూడు లక్షల అరవై వేల రూపాయల విలువగల రెండు క్వింటాల 20 కేజీల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# Canadian diplomats collect intel on India's military, police, says Jaishankar, slams 'double standards'



New Delhi: External Affairs Minister (EAM) S. Jaishankar Monday hit out at Canadian "double standards", highlighting that Ottawa's diplomats have the licence to collect information on India's military and police and profile Indians but have a problem if New Delhi diplomats collect information related to securing their safety in Canada."Look at what happens in India; Canadian diplomats have no problem going around, collecting information on our military, on our police, profiling people, (and) targeting people to be stopped in Canada….the licence they give themselves is totally different from the kind of restrictions they impose on diplomats in Canada," said Jaishankar at the NDTV World Summit on Monday.The Indian external affairs minister added: "They seem to have a problem if Indian diplomats are even trying to make efforts to find out what is happening in Canada on matters which directly pertain to their welfare and security."Jaishankar's comments came after the India-Canada diplomatic standoff escalated last week, with India withdrawing its high commissioner to Canada, Sanjay Kumar Verma, and five other diplomats. The move was taken after Ottawa requested New Delhi to waive their diplomatic immunity and allow their interrogation in the Hardeep Singh Nijjar murder case.Nijjar, an India-designated terrorist, was gunned down outside a gurdwara in Surrey, British Columbia, in June 2023. Ottawa has arrested four Indians and charged them with the killing. It has also alleged links between Indian officials and the killing of Nijjar.When Ottawa first made the allegations in September 2023, India rejected those as "absurd and motivated".Nikhil Gupta, Indian at centre of Pannun plot, pleads not guilty. Case to be heard on 17 January, 2025 New Delhi has maintained that not a "shred of evidence" has been shared by Ottawa of the links between its officials and the killing of Nijjar. However, the Canadian government has doubled down on its allegations in recent weeks.Mélanie Joly, the Canadian foreign minister has even publicly stated that all options, including diplomatic sanctions, are on the table over the alleged activities of Indian diplomats in Canada."Double standards" are a "very mild" description of Canada's different rules for its diplomats abroad and foreign diplomats in the country, according to Jaishankar.The EAM also took potshots at Ottawa's standard defence for any activities by Sikh separatists - highlighted by India - as the exercise of their freedom of speech."We tell them you have people openly threatening leaders of India, diplomats of India - sometimes, the threat is not just verbal, it is physical - and their answer is freedom of speech….If you threaten the Indian high commissioner, he is supposed to accept it as freedom of speech," Jaishankar commented.He pointed out how when an Indian journalist sometimes comments on Canada on social media, Ottawa is quick to label it as "foreign interference.""If an Indian journalist says the Canadian high commissioner walked out of South Block looking very grumpy, it is apparently foreign interference. 'Double standards' is (a) very mild (term) for it," said Jaishankar.A sample of social media posts by Indian journalists has been labelled as "potential sources of foreign interference" in a report by the Rapid Response Mechanism (RRM) Canada. The report by RRM Canada was submitted to the Foreign Interference Commission - a panel to look into foreign meddling in the 2019 and 2021 Canadian federal elections.Appearing before the commission on 16 October 2024, Canadian PM Trudeau accused Indian media of attacking the country to undermine the "integrity" of its "democracy" - allegations he first made in a 18 September 2023 speech on the floor of the House of Commons. During the 2023 speech, Trudeau, for the first time, publicly stated that Canadian authorities were investigating "credible allegations" of links between Indian government officials and the killing of Nijjar.

# Big Update for West Bengal Government Employees DA Case

As 2024 draws to a close, West Bengal state government employees are still waiting for a resolution to the long-standing issue of their dearness allowance (DA) arrears.Despite months of anticipation, there has been no breakthrough in the DA case, and hopes of a resolution this year seem distant. The next Supreme Court hearing is scheduled for January 7, 2025, leaving government employees with no option but to wait.A significant update in the case has come from the Sangrami Joutha Mancha, a collective of state employees advocating for their DA rights. Recently, Bhaskar Ghosh shared on social media that efforts are underway to include the Mancha in the ongoing Supreme Court proceedings. On Monday, the group's representatives met with lawyers in the High Court chambers to discuss the matter. They are seeking support from various quarters to strengthen their fight for the pending DA.

**Background of the DA Case**

The dispute over dearness allowance for West Bengal state employees dates back to 2022. On May 20 of that year, the Calcutta High Court ordered the state government to clear the DA arrears



within three months. Despite this ruling, the employees did not receive their due. The state government filed a review petition challenging the High Court's decision, but it was dismissed. In response, three employee unions filed a contempt of court petition against the state. The government subsequently escalated the matter to the Supreme Court in November 2022.Since then, the case has been in the Supreme Court, with multiple hearings postponed. The prolonged legal battle has frustrated state employees, who won the case in the High Court but are still waiting for their DA arrears. The Special Leave Petition (SLP) filed by the state has delayed the final resolution.

**Central Government's DA Hike**

In contrast, central government employees have received a significant boost to their dearness allowance. The Modi government recently announced a 3% increase in DA for central employees, raising their allowance from 50% to 53%. This comes as a festive gift ahead of Diwali, bringing relief to central government employees. Meanwhile, West Bengal state employees continue to receive only 14% DA, highlighting the stark disparity between the two groups.

**Looking Ahead**

With the next Supreme Court hearing scheduled for January 7, 2025, West Bengal government employees are anxiously waiting for a positive outcome. The Sangrami Joutha Mancha's inclusion in the case could potentially strengthen the fight for the employees' long-overdue DA. However, the delay in the legal process has already taken a toll on the morale of the workforce, who are left with little hope for a resolution in the near future.The battle for dearness allowance continues to be a major issue for West Bengal's state employees, and all eyes will be on the Supreme Court's hearing next year to see if there is finally a breakthrough in this prolonged struggle.

# PM Modi's thumbs up at Brics Summit dinner with Vladimir Putin, Xi Jinping

16th Brics Summit in Russia: At an informal Brics Summit dinner in Kazan, Prime Minister Narendra Modi gave a thumbs-up as Russian President Vladimir Putin and his Chinese counterpart Xi Jinping engaged in conversation, highlighting a moment of camaraderie among the leaders.This interaction between Modi and Xi comes at a time when India and China have reached an agreement on "patrolling arrangements" and resolved the military stand-off at the Line of Actual Control (LAC).The moment also showcased the deepening ties between China and Russia, a bond that has grown stronger over the years, especially since Russia's invasion of Ukraine.The visuals from the 16th Brics Summit also captured a friendly moment when Vladimir Putin greeted Narendra Modi with a handshake and a hug, showcasing their close relationship.Modi and Xi are slated to hold bilateral meeting on the sidelines of the Brics Summit in Russia's Kazan on Wednesday, foreign secretary Vikram Misri said on Tuesday.It is a breakthrough in ending the over four-year-long military standoff between the two countries.Relations between the two Asian giants worsened significantly after the intense clash in the Galwan Valley in June 2020, which was the most serious military conflict between them in decades.However, at the Brics gala dinner, President Putin was seated between PM Modi and President Xi Jinping, indicating a shift towards closer diplomatic relations among the three countries.Modi and Xi last had a structured meeting during their second informal summit in Mamallapuram in October 2019, months before start of the border standoff.The agreement on patrolling along the LAC resulted from multiple diplomatic and military discus-



sions between India and China.This followed several meetings between senior leaders in recent months. External affairs minister S Jaishankar met Chinese foreign minister Wang Yi at the Shanghai Cooperation Organisation (SCO) Summit in Kazakhstan on July 4 and during ASEAN-related meetings in Laos on July 25.National Security Adviser Ajit Doval also met Wang at a Brics meeting in St. Petersburg on September 12.

# Shiv Sena announces first 45 candidates, CM Eknath Shinde to contest from Kopri-Pachpakhadi

The Shiv Sena on Tuesday revealed its first 45 candidates for November's Maharashtra assembly election. Chief Minister Eknath Shinde, who heads the Sena, will contest from the Kopri-Pachpakhadi assembly constituency in his stronghold of Thane, a late-night release from the party showed.In the 2009 assembly election, the constituency elected Shinde as its first-ever legislator. He also secured wins in 2014 and 2019.The Sena, a member of the ruling Mahayuti alliance, will contest with its partners, the BJP and deputy chief minister Ajit Pawar's NCP. While the parties are yet to reveal their seat-sharing formula, the BJP, the largest party in the state, has announced its first 99 candidates. On the other hand, the NCP is yet to release its first list.




**Who are Shiv Sena's first 45 candidates?**

Several incumbent MLAs have been repeated from their respective constituencies. Besides Shinde, other such candidates are Manjula Gavit (Sakri), Chandrakant Sonawane (Chopda), Gulabrao Patil (Jalgaon Rural), Chandrakant Nimba Patil (Muktainagar), Sanjay Gaikwad (Buldhana), and more.Maharashtra, which has 288 assembly seats, will vote on November 20. The results will be declared on November 23.In the Lok Sabha polls, held in April-June, the opposition Maha Vikas Aghadi (Congress-Shiv Sena UBT-NCP SP) won 30 of Maharashtra's 48 parliamentary constituencies while the Mahayuti scored only 17 wins.Meanwhile, the assembly polls next month, will be the first in Maharashtra since the June 2022 split of the Shiv Sena that led to the collapse of the Aghadi government and the formation of the Mahayuti government. In July 2023, the NCP, too, split and Ajit Pawar joined the ruling side.he Election Commission recognises the factions led by Shinde and Pawar as the 'real' Shiv Sena and NCP, respectively.




రాయల్ స్పోర్ట్స్

# జట్టును సోషల్ మీడియా ఎంపిక చేయదు: కేఎల్ ప్రదర్శనపై గంభీర్ వ్యాఖ్యలు



న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో భారత్ ఓటమి చవిచూసింది. మొదటి ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసిన బ్యాటర్లు.. రెండో ఇన్నింగ్స్‌లో పోరాడారు. కానీ, ఒకేఒక్క ప్లేయర్ మాత్రం దారుణంగా విఫలమై విమర్శలు ఎదుర్కొన్నాడు. ఇప్పుడు జట్టులో తన స్థానాన్ని ప్రమాదంలో నెట్టేసుకున్నాడు. కానీ, మేనేజ్‌మెంట్ మాత్రం అతడికి మద్దతుగా నిలిచింది. ఇంతకీ ఆ ఆటగాడు ఎవరనేగా మీ అనుమానం. సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్‌కు గురయ్యాడు. సర్ఫరాజ్‌ఖాన్ సెంచరీ సాధించడంతో కేఎల్‌కు తదుపరి టెస్టుల్లో అవకాశం కష్టమేననే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలో భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "సోషల్ మీడియాను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. తుది జట్టును ఎంపిక చేసేది అదికాదు. టీమ్ మేనేజ్‌మెంట్, నాయకత్వం ఏం ఆలోచిస్తుందనేది కీలకం. కేఎల్ రాహుల్ చాలా బాగా ఆడతాడు. బంగ్లాదేశ్‌పై కాన్పూర్ వికెట్ మీద మంచి ఇన్నింగ్స్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో కొందరు ఇబ్బందిపడినా.. రాహుల్ మాత్రం అర్ధశతకం సాధించాడు. కాబట్టి, అతడి సత్తా ఏంటో మాకు తెలుసు. భారీగా పరుగులు చేస్తాడనే నమ్మకం ఉంది. అందుకే, అతడికి మద్దతుగా ఉన్నాం. ప్రతిఒక్కరినీ గమనిస్తూనే ఉంటాం" అని గంభీర్ తెలిపాడు. రిషభ్ పంత్ బాగున్నాడని.. అతడే గురువారం రెండో టెస్టులో కీపింగ్ చేస్తాడని గంభీర్ స్పష్టం చేశాడు.

**ఓటమిపై స్పందిస్తూ..**

"క్రీడల్లో గెలుపోటములు సహజమే. క్రికెట్‌లో ఒక్కోసారి ప్రత్యర్థికి కలిసి వస్తుంటుంది. కాన్పూర్‌లో భారత అభిమానులు ఆస్వాదించారు. ఇక బెంగళూరులో ఏం జరిగిందో అందరికీ తెలుసు. అంతకుముందు కేవలం రెండున్నర రోజుల్లోనే ఆడే విధానాన్ని బెంగళూరులో ప్రదర్శించలేదు. అలా ఆడినా పరిస్థితి భిన్నంగా ఉండేదేమో" అని ప్రధాన కోచ్ తెలిపాడు.

**శ్రమిస్తున్న కేఎల్ రాహుల్**

రెండో టెస్టు కోసం భారత ఆటగాళ్లు ఇప్పటికే పుణె చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం నుంచి మ్యాచ్ ప్రారంభం కానుంది. తొలి టెస్టులో విఫలమైన కేఎల్ రాహుల్ కఠినంగా శ్రమిస్తున్నాడు. సర్ఫరాజ్ ఖాన్ ప్రాక్టీస్ సెషన్‌కు గైర్హాజరయ్యాడు. అతడికి కుమారుడు జన్మించడంతో రెండో టెస్టుకు అందుబాటులో ఉండటం అనుమానమే. ఈ క్రమంలో కేఎల్‌కు తుది జట్టులో అవకాశం రావడం ఖాయంగానే కనిపిస్తోంది. దీంతో బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమక్షంలో పేస్ ఎటాక్‌ను కేఎల్ ఎదుర్కొన్నాడు.

# హార్దిక్ పాండ్య పచ్చజెండా ఊపేస్తాడా? తెలుగు కుర్రాడికి ఛాన్స్ ఇస్తారా?

ప్రస్తుతం న్యూజిలాండ్‌తో భారత్ మూడు టెస్టుల సిరీస్ ఆడుతోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ మూడో సీజన్‌లోనూ ఫైనల్‌పై గురి పెట్టిన టీమ్‌ఇండియాకు అతిపెద్ద కఠిన సవాలు నవంబర్‌లో ఎదురుకానుంది. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతోఐదు టెస్టుల సిరీస్ జరగనుంది. జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలు బాగానే ఉన్నప్పటికీ.. ఒకే ఒక్కటి ఫ్యాన్స్‌ను కలవరానికి గురిచేస్తోంది. అదేంటి? ఆ రేసులో మన తెలుగు కుర్రాడి అవకాశాలు ఎలా ఉన్నాయో చూద్దాం..

**బ్యాటర్లు వీరే..**

ఆస్ట్రేలియా గడ్డపై బ్యాటర్లకు పెద్ద పరీక్ష ఎదురుకానుంది. లోతైన బ్యాటింగ్ ఉంటేనే ఆ జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు ఆస్కారం ఎక్కువ. గతంలో టీమ్‌ఇండియా 36 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే. అలాంటి ఫీట్ మరోసారి పునరావృతం కాకుండా ఉండాలంటే బ్యాటింగ్ విభాగంగా బలంగా మారాలి. ఈ విషయంలో ఇప్పటికే టీమ్‌ఇండియా తన ఆయుధాలను సిద్ధం చేస్తున్నట్లుగానే ఉంది. అయితే, సీనియర్లు రహానె, పుజారా లేకుండా అక్కడికి వెళ్లే అవకాశాలే ఎక్కువ. ఇటీవల రహానె సోషల్ మీడియా వేదికగా 'నేను రెడీ' అన్న పోస్టు వైరల్‌గా మారింది. దేశవాళీ క్రికెట్‌లో అదరగొడుతున్న రహానెను ఆస్ట్రేలియాకు తీసుకెళ్లాలనే డిమాండ్లూ వచ్చాయి. మరి మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో తెలియదు. ఇప్పటివరకు ఉన్న సోర్స్‌ను బట్టి ఇప్పుడు న్యూజిలాండ్‌తో ఆడుతున్న బ్యాటర్లనే ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువ. కెప్టెన్ రోహిత్ శర్మ తొలి రెండు టెస్టులకు అందుబాటులో ఉండడనే వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే అభిమన్యు ఈశ్వరన్ లేదా రుతురాజ్ గైక్వాడ్‌లో ఒకరికి ఛాన్స్ రావచ్చు. అప్పుడు జట్టును జస్‌ప్రీత్ బుమ్రా నడిపిస్తాడు. బీసీసీఐ ఆగ్రహానికి గురై సెంట్రల్ కాంట్రాక్ట్‌లను కోల్పోయిన ఇషాన్ కిషన్ లేదా శ్రేయస్ అయ్యర్‌లో ఒకరికి జట్టులో స్థానం దక్కే ఛాన్స్ ఉంది. కేఎల్ రాహుల్ ఫామ్‌లో లేకపోవడంతో అతడిని పక్కన పెట్టేస్తారని సమాచారం. కివీస్‌తో ఇంకా రెండు టెస్టుల్లో కేఎల్ మెరుగైన ప్రదర్శన చేస్తేనే పరిగణనలోకి తీసుకుంటారు.

**షమీ పునరాగమనంపై ఉత్కంఠ**

పేసర్లకు స్వర్గధామం ఆసీస్ మైదానాలు, అక్కడ స్పెషలిస్ట్ స్పిన్నర్ల అవసరం చాలా తక్కువ. ఇప్పుడు మనకు స్పిన్ ఆల్‌రౌండర్లు ఉండటం కలిసొచ్చే అవకాశం ఉంది. కొత్త కుల్‌దీప్‌ను తీసుకోవాల్సిన పనిలేదు. జడేజా లేదా అక్షర్ పటేల్ లేదా వాషింగ్టన్ సుందర్‌లో ఒకరు... అశ్విన్‌తో స్పిన్ విభాగాన్ని నడిపేయవచ్చు. సీనియర్ బౌలర్‌కు ఎలాగూ ఆసీస్‌పై మంచి రికార్డే ఉంది. ఇక పేసర్ల విషయానికొస్తే ముగ్గురు కచ్చితంగా తుది జట్టులో ఉండాలి. బుమ్రాతో కలిసి పేస్ విభాగంలో ఉండేవారిపై ఆసక్తిగా ఉంది. స్టార్ పేసర్ షమీ కోలుకుని వచ్చాడని సంబరపడుతున్న వేళ మోకాలిలో వాపు కనిపించడం ఆందోళన రేకెత్తించింది. దీంతో కివీస్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక చేయలేదు. అయితే, తాజాగా అతడు బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడనే వార్తలు అభిమానులకు ఊరటనిచ్చాయి. ఇంకా నెల రోజుల సమయం ఉండటంతో అతడిని స్క్వాడ్‌లోని తీసుకొని.. మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ సాధిస్తే తుది జట్టులో ఆడిస్తారు. లేకపోతే మాత్రం బుమ్రాతో కలిసి సిరాజ్, ఆకాశ్ దీప్ బంతిని పంచుకుంటారు. ఒకవేళ లెఫ్ట్‌ఆర్మ్ పేసర్ కావాలనుకుంటే మాత్రం యువ బౌలర్ అర్ష్‌దీప్‌ను తీసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. అయితే, కనీసం నలుగురు పేసర్లు ఉంటేనే ఆసీస్‌ను అడ్డుకోవడం సులువవుతుంది. అలా జరగాలంటే కచ్చితంగా 'పేస్ ఆల్‌రౌండర్' ఉండాల్సిందే.


**పేస్ ఆల్‌రౌండర్లు.. ఈ రేసులో ఎవరున్నారంటే..?**

ఏ జట్టుకైనా ఆల్‌రౌండర్లు అత్యంత కీలకం. భారత్‌కు పేస్ కంటే స్పిన్ ఆల్‌రౌండర్లు ఎక్కువని అందరికీ తెలిసిందే. అయితే ఇటీవల కాలంలో పేస్ ఆల్‌రౌండర్లూ వస్తున్నారు. వన్డేలు, టీ20ల్లో ప్రభావం చూపిస్తున్నారు. కానీ, టెస్టుల్లో మాత్రం ఆ లోటు కాస్త వెలితిగానే ఉంది.

# పవిట కొంగు జారితే తప్పదులే తంటా


'యానిమల్' చిత్రంతో అనూహ్యంగా పాపులరైన నటి ట్రిప్తి దిమ్రీ. ఈ చిత్రంలో ఘాటైన సన్నివేశాల్లో జీవించి యువతరం హృదయాలను కొల్లగొట్టింది. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుసగా సీక్వెల్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ రిలీజ్ లకు సిద్ధమవుతున్న వేళ.. ట్రిప్తి కిల్లర్ ఫోటోషూట్లు కాకలు పుట్టిస్తున్నాయి. తాజాగా డీప్ పింక్ శారీలో కృతి హొయలు పోయిన తీరు ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. చీరకు తగ్గట్టుగా అందమైన పింక్ బ్లౌజ్ ను కాంబినేషన్ గా జత చేసిన ట్రిప్తీ పవిట కొంగు జారిపోతుంటే సరి చేసుకుంటూ ఫోజులిచ్చింది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ లో ట్రిప్తీ భంగిమలు వేగంగా వైరల్ అయిపోతున్నాయి. మరోవైపు ట్రిప్తీ నటించిన సినిమాల పోస్టర్లు టీజర్లు విడుదలవుతూ యువతరంలో వేడి పెంచుతున్నాయి. తాజాగా కార్తీక్ ఆర్యన్ నటించిన భూల్ భూలయ్యా 3 నుంచి కొత్త పాట విడుదలైంది. ఈ సినిమా టైటిల్ ట్రాక్ కొద్ది రోజుల క్రితం విడుదలై అభిమానుల దృష్టిని ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమా మ్యూజిక్ ఆల్బమ్ నుండి రెండవ ట్రాక్ విడుదలైంది. మంగళవారం, మేకర్స్ జానా సంజో నా- రొమాంటిక్ ట్రాక్‌ని విడుదల చేసారు. ఇది కార్తీక్ - ట్రిప్తి డిమ్రీ జంటపై చిత్రీకరించిన పాట. ఆదిత్య రిఖారి సాహిత్యాన్ని అందించగా, జానా సంఝో నాను ఆదిత్య రిఖారి- తులసి కుమార్ పాడారు. మ్యూజిక్ వీడియోకి బాస్కో సీజర్ కొరియోగ్రఫీ అందించారు. రంగురంగుల విజువల్స్ కార్తిక్, ట్రిప్తి పాత్రలు వారి నడుమ రొమాన్స్ ఆకట్టుకుంటున్నాయి. మ్యూజిక్ వీడియోలో కార్తీక్ వందలాది మంది బ్యాక్‌గ్రౌండ్ డ్యాన్సర్‌లతో కలిసి డ్యాన్స్ చేస్తున్నాడు. విజువల్స్ లో పూల రేకులతో నిండిన పడవలో ట్రిప్తీ అతడితో కలుస్తుంది. ఈ పాటలో కార్తీక్ -ట్రిప్తి మధ్య కెమిస్ట్రీని అభిమానులు ఇష్టపడుతున్నారు. ఈ జంట అందంగా ఉందని కొందరు వ్యాఖ్యానించారు. భూల్ భూలయ్యా 3 ఈ ఫ్రాంఛైజీలో మూడో చిత్రం కాగా, 2007లో ప్రియదర్శన్ ఈ హారర్ కామెడీ ఫ్రాంచైజీ ని ప్రారంభించారు. మొదటి చిత్రం అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో ఘోస్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రస్తుత చిత్రం భూల్ భూలయ్యా 3లో మాధురీ దీక్షిత్ కూడా నటించారు, విద్యాబాలన్ మంజూలికగా తిరిగి వచ్చింది. అనీస్ బాజ్మీ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ దీపావళికి థియేటర్లలో విడుదల కానుంది. ఇది రోహిత్ శెట్టి సింగం ఎగైన్ తో ఢీకొంటుంది. హారర్-కామెడీ చిత్రంలో కార్తీక్ తన రూహ్ బాబా పాత్రలో మళ్లీ కనిపించనున్నాడు. భూల్ భూలయ్యా 3లో రాజ్‌పాల్ యాదవ్, సంజయ్ మిశ్రా, విజయ్ రాజ్ కూడా నటించారు.

# ఎలా చూసుకున్నా 'పుష్ప 2'కు శ్రద్ధా ప్లస్సే!



2024 మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ "పుష్ప 2: ది రూల్". ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ప్రీ రిలీజ్ బిజినెస్ లో సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నట్లుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మరో ఏడు వారాల్లో థియేటర్లలోకి రాబోతున్న ఈ యాక్షన్ డ్రామా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'పుష్ప 2' సినిమాకు సంబంధించిన ప్రతీ విషయం కూడా ఫ్యాన్స్ ను ఎంతో ఎగ్జైట్ చేస్తోంది. తాజాగా బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్ ఈ మూవీలో స్పెషల్ డ్యాన్స్ నంబర్‌లో కనిపించనుందని వార్తలు వస్తున్నాయి. ఎందరో స్టార్ హీరోయిన్లను పరిశీలించిన మేకర్స్.. చివరకు శ్రద్ధానే ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. 'సాహో' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. మరోసారి తెలుగు తెరపై మెరవనుంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో శ్రద్ధా కపూర్ ఒకరు. ఆమె అందంగా ఉండటమే కాదు, డ్యాన్సులు కూడా బాగా చేస్తుందనే సంగతి తెలిసిందే. అయితే 'పుష్ప 2' లో ఐటమ్ భామగా ఏమాత్రం ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు కొందరు అభిమానులు. శ్రద్ధా డ్యాన్సులు ఇరగదీసినప్పటికీ, భారీ హైప్ ఉన్న ఐటమ్ సాంగ్ కు ఆమె సరిపోతుందో లేదో.. పాటకు తగ్గట్టుగా హావభావాలు పలికించగలదా? అని కామెంట్లు చేస్తున్నారు. డైరెక్టర్ సుకుమార్, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కాంబోలో వచ్చిన సినిమాలలో ఐటమ్ సాంగ్స్ ప్రత్యేకంగా నిలుస్తాయి. వీరిద్దరూ కలసి చేసిన అన్ని చిత్రాల్లోనూ స్పెషల్ సాంగ్స్ హిట్ అయ్యాయి. 'పుష్ప 1' చిత్రంలో 'ఊ అంటావా మావా' పాట ఎంత పెద్ద సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఇప్పుడు 'పుష్ప 2' లో ఐటెం పాట కూడా అదే స్థాయిలో ఉండాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. సినిమా చుట్టూ నెలకొన్న హైప్ ను దృష్టిలో పెట్టుకొని చూస్తే.. ఐటమ్ సాంగ్ ఆ రేంజ్ లో లేకపోతే మాత్రం ఆడియన్స్ నిరుత్సాహానికి గురవుతారు. కాబట్టి ఆ సాంగ్ లో ఆడి పాడే ఐటమ్ గర్ల్ కూడా కీలకమనే చెప్పాలి. అయితే ఇక్కడ విషయం ఏంటంటే.. 'పుష్ప: ది రైజ్' లో ఐటెమ్ సాంగ్ చేయడానికి ముందు, సమంత రూత్ ప్రభుకు ఐటెం గర్ల్ ఇమేజ్ ఏమీ లేదు. కానీ 'ఊ అంటావా' పాటలో సామ్ తన స్టెప్పులతో, హాట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో మెస్మరైజ్ చేసింది. బన్నీతో పోటా పోటీగా డ్యాన్స్ చేసి, పాట అంత పెద్ద హిట్ అవ్వడానికి కారణమైంది. ఇప్పుడు శ్రద్ధా కపూర్ కూడా 'పుష్ప: ది రూల్' ఐటమ్ నంబర్ తో రూల్ చేస్తుందని ఆమె అభిమానులు నమ్ముతున్నారు. ఆల్రెడీ హిందీలో మూడు స్పెషల్ సాంగ్స్ చేసిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కాబట్టి దేవిశ్రీ ప్రసాద్ సరైన ట్యూన్ కంపోజ్ చేస్తే, శ్రద్ధా తన పెర్ఫార్మెన్స్ తో ఆశ్చర్యపరుస్తుందని అంటున్నారు. 'పుష్ప 2' ఐటమ్ నంబర్ లో శ్రద్ధా కపూర్ అలరిస్తుందా లేదా అనేది పక్కన పెడితే.. ఈ పాన్ ఇండియా సినిమాకి ఆమె కచ్చితంగా ప్లస్ అవుతుంది. శ్రద్ధా ఉండటం హిందీ మార్కెట్ లో బాగా కలిసొస్తుంది. అందులోనూ ఇటీవలే 'స్త్రీ 2' భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. కాబట్టి అల్లు అర్జున్ సినిమాకి శ్రద్ధా కపూర్ తప్పకుండా అదనపు ఆకర్షణగా నిలిచే అవకాశం ఉంది. అసలు ఇవన్నీ ఆలోచించే సుక్కూ ఆమెను స్పెషల్ సాంగ్ కోసం సెలెక్ట్ చేసుకున్నారేమో!


# మళ్ళీ ఆ దర్శకులతోనే బాలయ్య డబుల్ కాంబో



సినిమాలను స్పీడ్‌గా చేయడానికి ఏజ్ ఏమాత్రం అడ్డంకి కాదని చాలా మంది హీరోలు నిరూపిస్తున్నారు. ముఖ్యంగా తెలుగులో యంగ్ హీరోల కంటే వేగంగా సీనియర్లే మూవీలను చేస్తూ దూసుకుపోతోన్నారు. అందులో నటసింహ నందమూరి బాలకృష్ణ ఒకరు. ఈ మధ్య వరుస హిట్లతో జోరు మీదున్న ఆయన.. ఒకటి పట్టాలపై ఉండగానే మరొకటి అన్నట్లుగా ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో తన 109వ సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. 'సర్కార్ సీతారామ్' అనే టైటిల్‌తో ఇది రాబోతుందని అంటున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి కాకుండానే ఆయన తన 110వ చిత్రాన్ని మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుతో చేస్తున్నారు. ఇది అఖండకు సీక్వెల్‌గా రాబోతుండడంతో దీనికి 'అఖండ 2.. తాండవం' అనే టైటిల్‌తో రాబోతున్నట్లు ఇటీవలే వెల్లడించారు. ఇప్పటికే రెండు ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకున్న నందమూరి బాలకృష్ణ.. మరిన్ని సినిమాలను కూడా చేయడానికి రెడీ అవుతున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే చాలా మంది దర్శకుల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా బాలయ్య తన కొత్త ప్రాజెక్టును ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో చేయబోతున్నారని టాక్ వచ్చింది. అయితే, దీనిపై ఎలాంటి క్లారిటీ రాలేదు. నటసింహ బాలయ్య కొత్త సినిమాల గురించి తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. అదేమిటంటే.. తనకు బ్లాక్ బస్టర్ హిట్లు ఇచ్చిన ఇద్దరు దర్శకులకు మళ్లీ అవకాశం ఇవ్వబోతున్నారట. అందులో ఒకరు 'వీర సింహా రెడ్డి' తీసిన గోపీచంద్ మలినేని కాగా.. మరొకరు 'భగవంత్ కేసరి' సినిమాను తెరకెక్కించిన అనిల్ రావిపూడి అని తెలిసింది. క్రేజీ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఇప్పటికే నందమూరి బాలకృష్ణకు ఓ స్టోరీ చెప్పాడని తాజాగా తెలిసింది. అది ఆయనకు నచ్చడంతో వెంటనే ఓకే చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు సన్నీ డియోల్‌తో అతడు చేస్తున్న సినిమా పూర్తైన వెంటనే గోపీచంద్.. బాలయ్యతో చేయబోయే మూవీపై ఫోకస్ చేయబోతున్నాడని ఫిలిం నగర్ టాక్. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా పేరొందిన అనిల్ రావిపూడి కూడా నందమూరి బాలయ్యకు సూటయ్యే మరో కథను రెడీ చేస్తున్నాడట. ఇప్పుడు విక్టరీ వెంకటేష్‌తో సినిమా చేస్తున్న ఈ యంగ్ డైరెక్టర్.. దీని తర్వాత బాలయ్యనే లైన్‌లో పెట్టుకోబోతున్నాడని సమాచారం. ఇలా ఈ ఇద్దరు దర్శకులు ఏకకాలంతో నటసింహం కోసం పని చేయబోతున్నారు. అయితే, వీళ్లలో ఎవరు ముందు తమ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తారో చూడాలి.

రాయల్ సినిమా

# ఇద్దరు గజినీల కోసం అలాంటి స్క్రిప్ట్ రెడీ చేస్తారా?



దాదాపు రెండు దశాబ్దాల తర్వాత 'గజిని' సీక్వెల్ వార్తల్లోకి వచ్చింది. 'కంగువ' ప్రమోషన్స్ లో భాగంగా హీరో సూర్య ఇటీవల ఓ బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో "గజిని 2" గురించి ప్రస్తావించారు. భవిష్యత్తులో గజినీకి కొనసాగింపు ఉంటుందని, తనను అమీర్ ఖాన్ ను ఒకేసారి బిగ్ స్క్రీన్ మీదే చూసే అవకాశం ఉంటుందని హింట్ ఇచ్చారు. దీంతో ఒకే పాత్ర పోషించిన ఇద్దరు హీరోలు కలవడం ఎలా సాధ్యమనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సూర్య, అసిన్, నయనతార ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ "గజిని". 2005లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. తెలుగులో సూర్యకు స్టార్ డమ్ తెచ్చిపెట్టింది. ఇక ఇదే చిత్రాన్ని అదే పేరుతో 2008లో హిందీలో బాలీవుడ్ స్టార్ హీరో ఆమీర్ ఖాన్, అసిన్, జియా ఖాన్ లతో రీమేక్ చేశారు. ఇది బాక్స్ ఆఫీస్ వద్ద రూ.100 కోట్లు కలెక్ట్ చేసిన తొలి హిందీ సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. భారతీయ చిత్ర పరిశ్రమలో సీక్వెల్స్ ట్రెండ్ ఊపందుకున్న తరువాత, "గజిని" కి కొనసాగింపుగా మరో మూవీ చేస్తే బాగుంటుందని సినీ అభిమానులు భావించారు. కానీ ఆ దిశగా దర్శక హీరోలు ఆలోచించలేదు. కానీ ఇరవై ఏళ్ల తర్వాత ఇప్పుడు 'గజిని 2' విషయంలో ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. దీనికి ఎవరైనా స్క్రిప్ట్ రెడీ చేస్తే నటించడానికి తాను సిద్ధమే అని పేర్కొన్నారు. లేటెస్టుగా సూర్య సైతం 'గజినీ 2' గురించి హింట్ ఇచ్చారు. కాకపోతే సూర్య చెప్పినట్లు ఇద్దరు గజినీలు ఎలా స్క్రీన్ షేర్ చేసుకుంటారనేదే ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే తమిళ్, హిందీ వెర్షన్స్ రెండు గజినీలు ఒకే కథతో తెరకెక్కాయి. హిందీలో మాత్రం విలన్ పాత్రలో కాస్త మార్పులు చేశారు తప్పితే, మిగతాదంతా సేమ్. అలాంటిది ఇద్దరు గజినీలు ఒకే సినిమాలో ఎలా కనిపిస్తారనే ప్రశ్న వస్తుంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో దీనికి సంబంధించి కొన్ని ఆసక్తికర కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. 'గజినీ 2' చిత్రాన్ని తమిళంలో సూర్య, హిందీలో ఆమిర్ ఖాన్ తో రూపొందించే అవకాశం ఉందని.. ఇద్దరు హీరోలు ఒకరి చిత్రంలో మరొకరు అతిథి పాత్ర పోషించే ఛాన్స్ ఉందంటూ కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. మతిమరుపు గజినీ కాన్సెప్ట్ తో మరో కొత్త కథతో ఆమీర్, సూర్యలతో మల్టీస్టారర్ చేసే అవకాశం కూడా ఉందంటూ మరో టాక్ వినిపిస్తోంది. ఆమీర్ ఖాన్, సూర్య 'గజిని 2' పట్ల ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు కానీ, దర్శకుడు మురగదాస్ దీనిపై ఇప్పటికైతే ఎలాంటి హింట్ ఇవ్వలేదు. ప్రస్తుతం ఆయన సల్మాన్ ఖాన్ తో 'సికందర్' సినిమా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇది వచ్చే ఏడాది ఈద్ స్పెషల్ గా రాబోతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో మురుగదాస్ గజిని సీక్వెల్ పై మాట్లాడే అవకాశం ఉంది. ఒకవేళ నిజంగానే దర్శకుడు ఈ క్రేజీ సీక్వెల్ కు స్క్రిప్ట్ రాస్తే మాత్రం, బాక్సాఫీసు దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని భావించవచ్చు.

# ఎర్ర చీరలో నేహా హై గ్లామర్ డోస్

తెలుగు చిత్రసీమలో గ్లామర్ లుక్స్‌తో ఆకట్టుకునే నటి నేహా శెట్టి, ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటో షూట్ తో మరోసారి అభిమానులను మంత్ర ముగ్ధులను చేసింది. ఎర్ర చీరలో రిచ్ లుక్ తో అద్భుతంగా మెరిసిపోతూ, తన సొగసైన ఫోజులతో నేహా ప్రత్యేకంగా ఆకర్షించింది. "Just me, a little red and a lot of attitude" అంటూ తన గ్లామర్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఈ ఫోటోషూట్‌లో నేహా రెడ్ కలర్ చీరతో తన యాటిట్యూడ్ ను మరింత హైలైట్ చేసింది. ఆమె ధరించిన మేకప్, జువెలరీ, హెయిర్ స్టైలింగ్ అన్నీ ఆమె అందాన్ని మరింత మెరుగు పరచాయి. మేకప్ ఆర్టిస్ట్ జాస్మిన్, హెయిర్ స్టైలిస్ట్ క్రాఫ్టెడ్ హెయిర్ బై హర్, ఫోటోగ్రాఫర్ అరిఫ్ మిన్హాజ్ చేసిన ఈ అద్భుతమైన కాంబినేషన్‌తో నేహా లుక్ స్టన్నింగ్ గా ఉంది. నేహా తన కెరీర్ లోనే గ్లామర్‌కి ఎంతో ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. 'డీజే టిల్లు'లో రాధిక పాత్రలో ఆమె నటన మాత్రమే కాకుండా ఆమె గ్లామర్ కూడా సినిమాకు పాజిటివ్ రివ్యూస్ తీసుకురావడానికి తోడ్పడింది. ఆ సినిమా తర్వాత ఆమె 'బెదుర్లంక 2012', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి చిత్రాలలో కూడా నటించి మెప్పించింది. సినిమాలలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నేహా, సోషల్ మీడియాలో కూడా తన ఫ్యాషన్ సెన్స్ తో ఫాలోవర్స్‌ను సంపాదిస్తోంది. తాజా ఫోటో షూట్ లో ఆమె చేసిన స్టన్నింగ్ లుక్ కి సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన లభిస్తోంది. వైబ్రెంట్ ఎర్ర చీర ధరించి, బరువైన మేకప్ తో కాకుండా సింపుల్ జ్యూయెలరీతో నేహా చాలా హుందాగా కనిపించింది. ఈ ఫోటోషూట్‌లో నేహా ఫ్యాన్స్ ఆమె గ్లామర్‌ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com